# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
ఆదివారం 29, జూన్ 2025 16 పేజీలు





## ఎస్ఈ గారూ..

# కలెక్టర్ ఆదేశాలు పాటించారా ?

చర్ల/ప్రభాతవార్త

నదీమతల్లి గర్భం నుంచి రూ.కోట్ల విలువచేసే ఇసుక తవ్వకాలకు భద్రాద్రి కలెక్టర్ జారీచేసిన ప్రొసీడింగ్‌లో., నీటిపారుదల శాఖ సాంకేతికంగా ఇరుక్కుపోయింది. శ్యాండ్ ఉదంతం రోజురోజుకూ జఠిలమైపోతుండగా ఈ శాఖకు.. చాలా సమస్యలు ఎదురుకానున్నాయి. పర్యావరణానికి తీరని విఘాతం కలిగినందున, ప్రక్షాళణ నిమిత్తం రూ.53.41 కోట్ల పరిహారం చెల్లించాలని (పెనాలిటీ) ఎన్‌జిటి వారు కేంద్రపర్యావరణ మంత్రిత్వ శాఖ ద్వారా ఆదేశించిన విషయం ఇప్పటికి చాలాసార్లు చెప్పడం జరిగింది. ఈ నేపథ్యంలో అసలీ సీతమ్మసాగర్ ముంపు ప్రాంతంలో ఎలాంటి పనులూ చేయరాదని ట్రిబ్యునల్ నిషేధాన్ని విధించిన ఉపస్థితిలో ఇసుక తవ్వకాలు వ్యవహారపు ఉత్తర్వుల్లో ఇరిగేషన్ వారు వేలెట్టి లేని సమస్యలు కొనితెచ్చుకున్నారా అనిపిస్తుంది. జిల్లాకలెక్టర్ వారి ఆర్డర్‌లోని 2,3,4,5,6,7,8,9,10 రిఫరెన్సుల్లో ఎక్కడా ఎన్‌జిటి

- రూ.కోట్ల ఇసుకతవ్వకాల షరతులు గమనించారా
- ప్రొసీడింగ్‌లోని మొదటి నిబంధన గుర్తుందా
- పాలనా అనుమతులు తీసుకోవాలని సూచించారు
- మరి మీరాపని చేశారా
- చేస్తే దాని ఆధారాలు మీద్ద ఉన్నాయా
- ఎన్‌జిటి స్టే కి మీరే బాధ్యులనే విషయం మరిచారా

# అభివృద్ధిలో సత్తుపల్లి అగ్ర భాగం

## రెండేళ్లలో ౯౦౦ కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

### టీపిసీసీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

సత్తుపల్లి జూన్ 28 ప్రభాతవార్త

ప్రజల సహకారం భగవంతుని ఆశీస్సులతో సత్తుపల్లి నియోజకవర్గాన్ని



2వ పేజీలో...














## అభివృద్ధిలో సత్తుపల్లి అగ్ర భాగం

(మొదటి పేజీ తరువాయి..)

అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ముందుకు దూసుకెళ్తున్నారు. సత్తుపల్లి నియోజకవర్గాన్ని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ సర్దార్ జలగం వెంగళరావు, వారి కుటుంబీకులు, ప్రస్తుత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏలిన ఈ నియోజకవర్గానికి భగవంతుడు సేవ చేసే భాగ్యం కల్పించినందుకు ప్రజలకు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయ నందు పేర్కొంటున్నారు. తన అత్తమామలు చైతన్య మహిళా మండలి అధ్యక్షురాలు, మాజీ ఎంపీపీ డాక్టర్ మట్టఆరోగ్యం, స్వతంత్ర సమరయోధులు డాక్టర్ మట్ట కృష్ణమూర్తి, భర్త ఆశా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ల నియోజకవర్గంలో 30 ఏళ్ల పైగా వైద్య రంగంలో,రాజకీయ రంగంలో సేవలు అందించినందుకు గుర్తించిన ప్రజలు , తాను వైద్య రంగంలో నుంచి రాజకీయ రంగంలోకి వచ్చిన 30 రోజుల వ్యవధిలోనే ఎమ్మెల్యేగా గెలిపించి, నియోజకవర్గ 70 ఏళ్ల చరిత్రలోనే తొలి మహిళ ఎమ్మెల్యేగా గెలిపించి చరిత్ర తిరగరాసిన నియోజకవర్గ ప్రజలకు రాజకీయ రంగంలో సేవ చేసే భాగ్యం కల్పించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ శనివారం ప్రభాతవార్త తో అన్నారు. రెండేళ్ల కాలంలో సత్తుపల్లి నియోజకవర్గంలో 900 కోట్ల రూపాయల మంజూరు చేయించి అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు తీయించిన తొలి మహిళా ఎమ్మెల్యే గా నిలిచారు.సీఎం మంత్రులు సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి... ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్లో మంత్రులైన, జిల్లా కు చెందిన మల్లు భట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్ల సహాయ సహకారాలతో ఇప్పటివరకు సత్తుపల్లి నియోజకవర్గంలో 900 కోట్ల రూపాయలు మంజూరు చేయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని భవిష్యత్తు లో మరో వెయ్యి కోట్ల రూపాయలు విలువైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల మంజూరు కొరకు ప్రతిపాదనల చేయటం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు చెప్పారు. రెండేళ్లలో పంచాయతీరాజ్ శాఖ నుంచి సిసి రోడ్లు డ్రైన్స్ నిర్మాణాల కోసం 155 కోట్లు మంజూరయ్యాని, బి ఆర్ ఎస్ పాలనలో ఆగిపోయిన సీతారామ ప్రాజెక్టు కొనసాగించడం కోసం 151 కోట్లు, నియోజకవర్గంలో 300 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు, ఆర్ అండ్ బి శాఖ ద్వారా రోడ్లు ఏర్పాటుకు100 కోట్లు, నర్సింగ్ కళాశాల నిర్మాణం కోసం 20 కోట్లు, మున్సిపాలిటీలోనూ 23 వార్డుల్లో అభివృద్ధి పనుల కోసం 50 కోట్లు, మండలంలోని రేజర్ల గ్రామానికి చెందిన సింగరేణి భూ నిర్వాసితులకు మూడు కోట్ల రూపాయలు, నీటిపారుదల శాఖ నుండి కాలువలు చెరువులు మరమ్మతులు కోసం 50 కోట్ల రూపాయలు, సింగరేణి ప్రభావిత గ్రామాల్లో రోడ్లు, సైడ్ రైన్స్, డ్రైనేజీలు, వివిధ కులాల కమ్యూనిటీ హాల్స్ గెద్దంగులు తదితర వాటి నిర్మాణాలకు సింగరేణి నుంచి 200 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి నడిపిస్తున్నారు.ఎమ్మెల్యే అభివృద్ధిని గుర్తించిన అధిష్టానం... రాష్ట్రంలోని ఉన్న నియోజకవర్గాల్లో అభివృద్ధితో పోల్చి చూస్తే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ లో తీసుకెళ్లడంతో పాటు, అభివృద్ధి సంక్షేమ పథకాలు చరవేగంగా గ్రామాల్లో కొనసాగుతూ ఉండటాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పనితనాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం గుర్తించి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవిని కట్టబెట్టింది. ఈ పదవిని ఆమెకు కట్టబెట్టడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే బాధ్యత పెరిగింది. రాష్ట్ర స్థాయిలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పదవిని కట్టబెట్టిన ఢిల్లీ అధిష్టాన వర్గానికి, టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు, రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి నటరాజన్ కు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయ నందు కృతజ్ఞతలు తెలిపారు.



## తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షుడిగా నామినేషన్ దాఖలు చేసిన బద్దం సుధీర్

*జూన్ 28 ప్రభాతవార్త తిప్పర్తి*

తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బద్దం సుధీర్ శనివారం మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యా లయంలో టి పి సి సి అబ్జర్వర్ నామినేషన్ పత్రం దాఖలు చేశారు ఆయన మాట్లాడుతూ తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గత పది సంవత్సరాల నుంచి కొనసాగు తున్నానని మండలంలో అన్ని గ్రామాలతో తనకు సంబంధాలు ఉన్నాయని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి సేవ స్ఫూర్తితో అనేక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు ఆపద కాలంలో పార్టీకి అండగా నిలిచానని మండల పార్టీ అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వాలని కోరారు

## పిడి విజయ్ కుమార్ ఘన సన్మానం

*కట్టంగూర్, జూన్ 28, ప్రభాతవార్త*



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ ఫిజికల్ డైరెక్టర్ మారినేని విజయకుమార్ పదవీ విరమణ వీడ్కోలు అభినందన సభ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ లో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన సన్మాన మహోత్సవంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగులు లింగయ్య యాదవ్, మండల విద్యాధికారులు అంబటి అంజయ్య, మేక నాగయ్య మాజీ మండల విద్యాధికారి రవీందర్, మాజీ ప్రధానో పాధ్యాయులు పున్న రవీందర్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు, పలు ప్రాంతాల పలువురు ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు,విజయ్ కుమార్ శిష్యులు హాజరయ్యారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి అంబటి అంజయ్య మాట్లాడుతూ మూడు దశాబ్దాల శ్రమ, అంకిత భావం, మానవతా దృక్పథం మరువలేవని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడి క్రీడల ద్వారానే బ్రతుకు మార్గాన్ని చూపి వారు జీవితంలో స్థిరపడే విధంగా చేసిన పి డి విజయ్ కుమార్ సేవలు మరువ లేనివన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,శిష్యులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేశసంపదను కొల్లగొడుతున్న బిజేపీ




## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి

## 19 మందితో నూతన వ్యకాసా కమిటీ

**చింతకాని, ప్రభాతవార్త**

దేశ సంపదను బిజేపీ ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు దారాదత్తం చేస్తోందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చింతకాని మండల మహాసభ శనివారం రామకృష్ణాపురం గ్రామంలో పెరిక ప్రభాకర్ నగర్ నందు మార్గం శ్రీను గోగుల ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలకు సిద్ధం కావాలని బడుగు బలహీన వర్గాల విడుత ప్రజల పక్షాన నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా



కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతుల పట్ల వ్యవసాయ కూలీల పట్ల మోడీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించి ఉపాధి హామీ పథకాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు అరికట్టలేని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అధిపతులకు లక్షల కోట్లు ఖర్చు పెడుతుందని లక్షల కోట్లు బ్యాంకు రుణాలు రద్దు చేస్తుందని ఆయన విమర్శించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా వేముల జానకిరాములు , కార్యదర్శి గా గోగుల ఆదినారాయణ తో పాటు 19 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మహాసభ ప్రారంభ సూచికగా పగిడిపల్లి ఏసు పతాకావిష్కరణ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, జిల్లా సమితి సభ్యులు పావులూరి మల్లిఖార్జునరావు, పగిడిపల్లి ఏసు, కూచిపూడి రవి,రాసాల మోహన్ రావు దూసరి శ్రీరాములు పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు అబ్బూరి మహేష్, మార్గం శ్రీను , మాజీ ఎంపిపి కన్నెబోఇన విజయమ్మ రైతు సంఘం మండల అధ్యక్షులు దొబ్బల వెంగలరావు, కార్యదర్శి పదిమెల వెంకటనరసయ్య గ్రామ కార్యదర్శి పగిడిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో ముందుకు సాగాలి

**నార్కట్లి ప్రభాతవార్త జూన్ 28**



స్వయం ఉపాదితో ముందుకు సాగుతూ పది మందికి ఉపాధి కల్పించడం హర్షించదగిన విషయమని నాణ్యమైన సేవలను అందించి అందరి మన్ననలను పొందాలని పిలుపునిచ్చారు మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దేవి ప్రసాద్ ఉడిపి హోటల్ నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.కార్యక్రమంలో పసునూరి దయాకర్, పాల్వాయి ప్రసాద్, జిన్నయ్య శెట్టి, దుబ్బాక శ్రీధర్,దోసపాటి విష్ణుమూర్తి, పుల్లెంల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై తృటిలో తప్పిన పెను ప్రమాదం

**- యు మలుపు తీసుకుంటున్న ఆటోను బలంగా ఢీ కొట్టిన కారు**

**- ఆటోను ఢీ కొట్టి బార్బర్ షాప్‌లోకి దూసుకెళ్లిన కారు**

చండ్రుగొండ ప్రభాతవార్త:

విజయవాడ జగదల్పూర్ జాతీయ రహదారిపై తృటిలో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. శనివారం చండ్రుగొండ మండల కేంద్రంలోని అయ్యన్నపాలెం గంటల వీరయ్య చెరువు ఆనుకొని ఉన్న జాతీయ రహదారిపై చండ్రగొండ ప్రధాన సెంటర్ నుంచి వస్తున్న ఆటో యూటర్న్ తీసుకొని వెళ్తుండగా విఎం బంజర్ నుంచి కొత్తగూడెం వైపు వెళ్తున్న మారుతి కారు ఆటోను బలంగా ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ కింద పడి కాలుకు తీవ్ర గాయం అయింది. ఆటో ఆగకుండా 100 మీటర్ల మేర వెళ్లి సెంట్రల్ డివైడర్ కు తగిలి ఆగిపోయింది. ఆటోను ఢీ కొట్టిన కారు రోడ్డు పక్కన ఉన్న బార్బర్ షాప్ లోకి దూసుకెల్లడంతో బార్బర్ షాప్ ముందు వేసిన సిమెంట్ పోల్స్ , పందిరి, పూర్తిగా ధ్వంసం కాగా షాప్ యువకుడి పల్సర్ బండి పాక్షికంగా ధ్వంసం అయింది. కారు ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ ఎన్ శివ కుడి కాలుకు తీవ్ర గాయం కావడంతో స్థానికులు వెంటనే 108 కి సమాచారం ఇచ్చి స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స అందించి. మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బార్బర్ షాప్ దగ్గర ఎవరు లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న చెడ్డగుండ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. అనంతరం ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.











# లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి...

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- వన మహోత్సవానికి పకడ్బందీ కార్యాచరణ చేపట్టాలి**

**- పెనుబల్లి ఎంపిడివో కార్యాలయంలో వన మహోత్సవం, ఉపాధి హామీ పథకం అమలుపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



పెనుబల్లి, జూన్ 28, ప్రభాతవార్త:

వన మహోత్సవం క్రింద నిర్దేశిత లక్ష్యాన్ని అధికారులు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, వన మహోత్సవ కార్యాచరణ, ఉపాధి హామీ పథకం అమలుపై పెనుబల్లి మండల ఎంపిడివో కార్యాలయంలో అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్ల ఆవశ్యకత దృష్ట్యా, వన మహోత్సవం క్రింద మొక్కలు నాటి, వాటి సంరక్షణ చేపట్టాలన్నారు. మొక్కలు నాటుటకు పటిష్ట ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలన్నారు. ఏ మొక్క, ఏ రోజు, ఎక్కడ నాటుతారు, వాచ్ అండ్ వార్డ్ తదితర విషయాలు స్పష్ట పరచాలన్నారు. నాటిన మొక్కల పరిరక్షణ చేయాలని, వంద రోజులు వాటిని జాగ్రత్తగా కాపాడితే, ఆ తర్వాత అవి మనుగడ పొందుతాయన్నారు. నర్సరీల్లో ఎన్ని మొక్కలు లభ్యంగా ఉన్నవి, మొక్కలు నాటుటకు ఎన్ని ప్రదేశాలు గుర్తించింది ప్రణాళికలో ఉండాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కొరకు 8 ఫీట్ల పైబడిన ఎత్తు గల మొక్కలు నాటాలన్నారు. హైవే ఎంత పరిధి ఉన్నది చూసుకొని, రోడ్డుకిరువైపుల కిలోమీటర్ కు 400 చొప్పున మొక్కలు నాటుటకు కార్యాచరణ చేయాలన్నారు. నాటిన మొక్కల సంరక్షణ బాధ్యత సంబంధిత గ్రామ పంచాయతీకి అప్పగించాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ లో ఏపుగా పెరిగి, మంచి నీడ నిచ్చే వేప, మర్రి, రావి, జువ్వి, నేరేడు లాంటి వాటిని ఎంచుకోవాలన్నారు. ఉపాధి హామీ క్రింద మండల టార్గెట్ ను కలెక్టర్ సమీక్షించారు. ఎన్ని పని దినాలు, ఏ ఏ పనులు చేపట్టారు, మేజర్ పనులు ఏవి చేపట్టినవి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఉపాధి హామీ లో మెటీరియల్, వేజ్ క్రింద ఎంత మొత్తం ఖర్చయింది అడిగి తెలుసుకున్నారు. రోజువారీ కూలీ రూ. 280 ఇస్తున్నట్లు, దీనిని 300 ఇచ్చే విధంగా పనులు చేపట్టాలన్నారు. ఫిష్ ఫాడర్ పాండ్స్, సిసి రోడ్లు, క్యాటిల్ షెడ్లు ఎక్కువగా చేపట్టాలన్నారు. ఫిష్ ఫాడర్ పాండ్స్ తో ఉపాధితో పాటు, ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, పెనుబల్లి ఎంపిడివో డి. అన్నపూర్ణ, తహశీల్దార్ నారాయణ మూర్తి, ఏపివో బి. మధుసూదన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైఫిల్ షూటింగ్ పోటీల్లో ఎంక్యూఎస్లో స్థానం కైవసం చేసుకున్న మాస్టర్ రియాన్ పటాన్

**- తండ్రిని మించిన తనయుడుగా గుర్తింపు..**






అన్నపురెడ్డిపల్లి, జూన్ 28, ప్రభాతవార్త:

11వ తెలంగాణ స్టేట్ షూటింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఓ అరుదైన ఫీట్ను మాస్టర్ రియాన్ పఠాన్ సాధించాడు. అన్నపురెడ్డిపల్లి మండలం గుంపెన పంచాయతీ గుంపెన(కొత్తూరు)గ్రామానికి చెందిన రహీం పఠాన్కు రైఫిల్ షూటింగ్ అంటే ఎంతో ఇష్టం. రహీం పఠాన్ షూటింగ్లో ఎన్నో పథకాలు సాధించాడు. తన కుమారుడిని కూడా షూటర్ చేయాలని రైఫిల్ షూటింగ్ నేర్పించాడు. తండ్రి దగ్గర నేర్చుకున్న శిక్షణతో తండ్రికి మించిన తనయుడు గా కుమారుడు రియాన్ పటన్ గుర్తింపు పొంది. రైఫిల్ షూటింగ్ పై ఆసక్తిని కనబరిచాడు. 2025 వ సంవత్సరంలో స్టేట్ లెవల్ ఛాంపియన్ షిప్లో మాస్టర్ రియాన్ పఠాన్ పాల్గొనేందుకు మూడు రోజులు ట్రైనింగ్ తీసుకుని. ఈనెల 21 నుంచి ప్రారంభమై జరిగిన 11వ తెలంగాణ స్టేట్ షూటింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఇన్ స్మాల్ బోర్ అండ్ షార్ట్ గన్ ఈవెంట్స్లో ఆస్పరిన్ షూటర్ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. 50 మీటర్స్ రైఫల్ ప్రోన్ జూనియర్స్ విభాగంలో ఎంక్యూఎస్లో క్వాలిఫైయింగ్ స్కోర్ సాధించి. కేరళలో జరగబోయే ప్రీ నేషనల్స్(సౌత్ జోన్), ఆలిండియా మోలాన్కర్లో స్థానం దక్కించుకున్నాడు. చాలా తక్కువ సమయంలో కష్టపడి సాధన చేసి జూనియర్స్ విభాగంలో ప్రీ నేషనల్ అండ్ ఆల్ ఇండియా మోలాన్కర్ ఆడటానికి ఎంపిక అయినందుకు తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ సత్కరించారు. జూనియర్స్ విభాగంలో తనయుడు ప్రీ నేషనల్స్ ఆడటం ఎంతో సంతోషంగా ఉందని. తండ్రి రహీం పఠాన్ ఆనందం వ్యక్తం చేశారు. అన్నివేళలా అందరికీ అందుబాటులో ఉంటూ తెలంగాణ షూటర్స్ అందరినీ ఆదరిస్తూ ప్రోత్సహిస్తూన్న తెలంగాణ రైఫల్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ జె కిరణ్, ఆంధ్రప్రదేశ్ రైఫల్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ రాజ్ కుమార్, అసోసియేషన్ మెంబర్స్ శ్రావణ్, వంశీ ,ఎ కిరణ్, సట్స్ కోచ్ సందీప్, హమీద్ లకు రహీం పఠాన్, మాస్టర్ రీయాన్ పఠాన్ లు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేరాలు-దారుణాలు

## మందలపల్లిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

దమ్మపేట, జూన్ 28 ప్రభాతవార్త:



మండల పరిధిలోని మందలపల్లి గ్రామ శివారు అల్లిపల్లి రోడ్‌లో ఓ పామాయిల్ తోటలో శనివారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. తోట యజమాని చూసి పోలీస్‌లకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహంను పరిశీలించిన పోలీసులు చనిపోయి రెండురోజులు పైడే ఉండవచ్చునని మృతుడ్ని ఎవరైనా గుర్తిస్తే పోలీస్‌లకు తెలపాలని కోరారు. మృతుడి మరణానికి గల కారణాలు ఆత్మహత్య, హత్య, మరేమైనా ఉండి ఉంటుందా అనే కోణంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆరు కేజీల గంజాయి స్వాధీనం.?


పాల్వంచ క్రైం, జూన్ 28 – ప్రభాతవార్త:




పాల్వంచలోని ఇందిరానగర్ కాలనీ ఆర్సీఎం చర్చి ఎదురుగా జీసీసీ ఆఫీస్ ముందు పాల్వంచ ఎస్సై సుమన్ ఆధ్వర్యంలో శనివారం వాహనాలు తనిఖీలు చేస్తున్నారు. ఆ సమయంలో డస్టర్ కార్ ఏపీ 28 సీఎల్ 3399 నంబర్ గల కారులో 6 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు తెలుస్తోంది. అనంతరం కారుని సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారని, ఈ విషయంపై పూర్తి సమాచారాన్ని ఆదివారం అధికారికంగా వెల్లడించనున్నట్లు తెలుస్తోంది.

## కనకదుర్గ వైన్స్‌లో అర్ధరాత్రి చోరీ

బోనకల్, ప్రభాతవార్త :



శ్రీ కనకదుర్గ వైన్స్ లో శుక్రవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. చోరీకి పాల్పడిన దొంగలు 5 కేసుల మద్యం బాటిళ్లను ఎత్తుకెళ్లినట్లు య ా జ మ ా న్య ం తెలిపారు. 5 కేసుల బాటిళ్ల విలువ 50 వేల రూపాయల వరకు ఉంటుందని యాజమాన్యం తెలిపారు. శుక్రవారం రాత్రి 10 గంటలకు వైన్స్ మూసివేసి ఇంటికెళ్లిన అనంతరం అర్ధరాత్రి సమయంలో వైన్స్ వెనక భాగం ప్రహరీ గోడ దూకి తాళాలు పగలగొట్టి దొంగలు లోనికి జొరబడ్డట్టు నిర్వాహకులు తెలిపారు. శనివారం ఉదయం వైన్స్ తెరిచేందుకు వచ్చిన సిబ్బందికి తాళాలు పగలగొట్టి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. దీంతో బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న అక్కడికి చేరుకొని వైన్స్ ను పరిశీలించారు. వైన్స్ లో సీసీ కెమెరాలు ఫుటేజ్ ను పరిశీలించగా ఒక వ్యక్తి ముఖానికి మాస్కు ధరించి లోనికి జొరబడ్డట్టు స్పష్టంగా కనబడుతుంది. రాత్రి రెండు గంటల సమయంలో చోరీ జరిగినట్లు న ి ర ్వ ా హ క ు ల ు తెలిపారు. వైన్స్ య ్ ం జ మ ా ని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# శ్రీ సేవాలాల్ సేన స్టేట్ కమిటీ సెక్రటరీగా లాలు ప్రసాద్ ఎన్నిక

సారపాక, ప్రభాతవార్త :

తెలంగాణ రాజధాని హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన భవనంలో జరిగిన శ్రీ సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభలో కూనుమంచి మండలం ధర్మ తండా నివాసి జర్పుల లాలు ప్రసాద్ శ్రీ సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ సెక్రటరీగా ఎన్నికయ్యారు. వారి ఎన్నిక పట్ల ధర్మ తండా ప్రజలు, పాలేరు నియోజకవర్గ బంజారా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఒక చిన్న గిరిజన తండాలో పుట్టి పెరిగి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ, ఎంఈడి, ఎంసిజే విద్యార్హతలు పొంది బంజారా జాతి హక్కుల సాధనలో తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా గతంలో అనేక పోరాటాలకు గాను రాష్ట్ర కమిటీ సెక్రటరీగా ఎన్నిక కావడానికి దోహదపడ్డాయన్నారు. ఈ సందర్భంగా లాలూ ప్రసాద్ మాట్లాడుతూ .. ప్రభుత్వం గిరిజన జాతికి ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని, లంబాడి ఎమ్మెల్యేలకు రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి పదవి ఇవ్వాలని,మైదాన ప్రాంతంలో కూడా ఐటీడీఏల శాఖలను ఏర్పాటు చేయాలని, లంబాడాలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని,జీవో నెంబర్ 3ను పునరుద్ధించాలని, శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రూ.2కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ నాయక్,రాష్ట్ర ఇన్చార్జి సైదా నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోతు హుస్సేన్నాయక్ మరియు ఇతర గిరిజన నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కూసుమంచి మండల శ్రీ సేవాలాల్ సేన వ్యవస్థాపకులు తేజావత్ భాస్కర్, పాలేరు నియోజకవర్గ సేవాలాల్ జయంతి ఉత్సవాల కో.ఆర్డినేటర్ జర్పుల భద్రు నాయక్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



# పాఠశాలలో విద్యార్థి క్యాబినెట్ ముఖ్యం

-హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

పాఠశాలలో విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వం, సేవాభావం, సృజనాత్మకత,పోటీ తత్వం, ఐక్యత పెంపొందించాలంటే పాఠశాల లో విద్యార్థి క్యాబినెట్లు ఎంతో ముఖ్యమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు.శనివారం సారపాక ఐటిసి, పిఎస్పిడి అనుసంధానమైన ఎం.ఎస్.కె ఆధ్వర్యంలో ఆరు నుండి పది తరగతుల లీడర్లతో ప్రజాస్వామ్యబద్ధంగా విద్యార్థుల క్యాబినెట్ ఏర్పాటు చేశారు.పాఠశాలలో మంచి క్రమశిక్షణ పెంపొందించడానికి ఈ పాఠశాల మాది అనే భావన కలిగించడానికి ప్రజాస్వామ్యంలో ఉన్నటువంటి అన్ని అంశాలను విద్యార్థుల దశ నుండే పరిచయం చేయాలనే లక్ష్యంతో పాఠశాల స్థాయిలో విద్యార్థి క్యాబినెట్లను ఏర్పాటు చేసి వారికి ప్రతి నెల శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎంఎస్కే ప్రాజెక్ట్ ప్రతినిధి రాజకుమార్ తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులచే వివిధ రకాల క్యాబినెట్ ఏర్పాటు చేసి వాటి విధివిధానాలపై విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పి.వి.రమణ,పి.విజయ బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ .. ప్రతి విద్యార్థి విద్యార్థి స్థాయి నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సామాజిక సేవలు, పరిశుభ్రత పచ్చదనం, హరితహారం కార్యక్రమాల ఆవశ్యకతను తెలుసుకొని వాటిని విజయవంతం చేయాల్సిన బాధ్యతను స్వీకరించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటిసి ఎం.ఎస్.కె ప్రతినిధి ప్రసాదు పాల్గొన్నారు.





# ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములు

-చర్ల తాసిల్దార్కు వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలం కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చర్లలోకి చెక్కు 117 సర్వే నెంబర్లో ఆక్రమణకు గురైన మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని రెవిన్యూ వారు స్వాధీన పరుచుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. చర్ల మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాల అవసరాలకు సెంటు భూమి కూడా దొరికే అవకాశం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీన పరచుకోవాలని ఆక్రమించిన వారిపై కట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూమిలో నిర్మించిన రేకుల షెడ్లను ఫెన్సింగ్ లను తొలగించాలని, ఆ ప్రభుత్వ భూమిలో రెవెన్యూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. లేనియెడల భవిష్యత్తులో ప్రజల్ని ఐక్యం చేసి ఉద్యమిస్తామని పేర్కొన్నారు. అనంతరం చర్ల తాసిల్దార్ మాట్లాడుతూ .. వారం రోజుల్లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీన పరుచుకుంటామని ఇకమీదట ఎవరు ప్రభుత్వ భూమిని ఆక్రమించకుండా కఠిన చర్యలు చేర్పడతామని చర్ల తాసిల్దార్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు అడ్డగర్ల తాతాజీ, కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ, కల్లూరి సీతారాములు, ఉప్పులూరు వెంకట నరసమ్మ, బిఎస్పి సీనియర్ నాయకులు కొండా చరణ్, బీఎస్పి సీనియర్ నాయకులు గోగికార్ లక్ష్మణ్, పార్టీ సీనియర్ నాయకులు సామల ప్రవీణ్, పార్టీ సీనియర్ నాయకులు చెన్నం మోహన్, పార్టీ సీనియర్ నాయకులు కొండా కౌశిక్, పార్టీ సీనియర్ నాయకులు గుర్రాల విజయ్ కుమార్ పాల్గొన్నారు.



# ముమ్మరంగా కేంద్ర ప్రభుత్వ పథకాలకు చేసుకున్న ధరఖాస్తుల పరిశీలన

-ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దార్తి అబాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన క్యాంపులు ఐటీడీఏ ఏజెన్సీ ఏరియా పరిధిలో 07 మండలాలలో 10 గ్రామాలలో క్యాంపులు నిర్వహించి సంబంధిత అధికారుల ద్వారా గ్రామసభలలో గిరిజనులు వివిధ పథకాలకు నమోదు సంబంధించిన కార్డుల రిపోర్టు అధికారుల ద్వారా తెప్పించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏజెన్సీ ఏరియా పరిధిలోని మండలాలు అశ్వాపురం, అశ్వరావుపేట, చర్ల, గుండాల, టేకులపల్లి, కరకగూడెం, లక్ష్మీదేవి పల్లి మండలా లలో గ్రామపంచాయతీ, ఎంపీపీ పాఠశాలలో 07 సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఈ సదస్సులకు 1287 మంది గిరిజనులు పీఎం కిషన్, ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, జన్ధన్, కులం సర్టిఫికెట్లు, ఎన్ఆర్ఈజీఎస్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారని, 352 మంది పేర్లు నమోదు చేయడం జరిగిందని ఆయన అన్నారు. వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, తాసిల్దారులు, మరియు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, పంచాయతీ సెక్రటరీలు మీసేవ సెంటర్ ప్రతినిధుల ద్వారా రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేయించడం జరిగిందని ఆయన అన్నారు.






# ఇక నుంచి ప్రతి శుక్రవారం తీర్థయాత్రలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

-అనూహ్య స్పందన రావడంతో నిర్ణయించిన భద్రాచలం ఆర్టీసీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

తీర్థ యాత్రికుల సౌకర్యార్థం భద్రాచలం ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 27వ తేదీన 24 గంటల్లో గంటల్లో ఐదు దేవస్థానాలకు సందర్శనకు ఒక ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసింది. దీంతో తీర్థయాత్రికుల నుంచి అనూహ్య స్పందన రావటంతో ప్రతి వారం బస్సు నడపాలని నిర్ణయించినట్లు భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. భద్రాచలం డిపో నుండి జూలై 4వ తేదీన శుక్రవారం రాత్రి 9 గంటలకు సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి యాదగిరిగుట్ట, స్వర్ణ గిరి, వేయి స్తంభాల గుడి, భద్రకాళి టెంపుల్, రామప్ప దేవాలయం దర్శింపజేసి మరుసటి రోజైన శనివారం రాత్రి 9 గంటల వరకు భద్రాచలం చేరుకొంటుందని తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సు టికెట్ ధర పెద్దలకు రూ.1500లు, పిల్లలకు రూ.760లుగా నిర్ణయిచామన్నారు. కావున భద్రాచలం పరిసర ప్రాంత భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు. అలాగే 30 మంది ఒక గ్రూపుగా ఉండి వారు కోరుకున్న ప్రాంతానికి కోరుకున్న దేవస్థానాలకు లేదా విహార యాత్రలకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మరిన్ని వివరములకు 9390612253,9063414561, 9959225987 సంప్రదించాలని సూచించారు.



# రాష్ట్ర ప్రణాళిక కమీషన్ వైస్ చైర్మన్ను కలిసిన బూసిరెడ్డి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక కమీషన్ వైస్ చైర్మన్ను భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షుడు డా.బూసిరెడ్డి శంకర్రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుచ్ఛుగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం భద్రాచలం ప్రాంత పరిస్థితులను వివరించారు. బూసిరెడ్డి శంకర్రెడ్డి వెంట ప్రముఖ వ్యాపారవేత్త కొదుమూరి నరసింహామూర్తి, తదితరులు ఉన్నారు.

# 6,7,8 తరగతులలో ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

బూర్గంపహాడ్, జూన్ 29, ప్రభాత వార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల లో 6,7,8 తరగతులలో ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ హరిత శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు స్వీకరణకు ఆఖరి తేదీ జూలై 1వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరిస్తామని తెలిపారు. 2వ తేదీ బుధవారం పాఠశాల స్థాయి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థినీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జూలై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి....

**- సింగరేణి కార్మిక సంఘాల నాయకులు...**



**రుద్రంపూర్, జూన్ 28 - ప్రభాతవార్త:**

స్థానిక సత్తుపల్లి పట్టణం జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ప్రాంగణంలో ఏఐటీయూసీ , ఐఎన్టియుసి , సిఐటియు , టీబీజీకేఎస్ , ఐఎఫ్టియు యూనియన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సింగరేణిలో ఉన్న కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ... దేశంలో అధికార బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు జూలై 9 న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు పిలుపు నిచ్చారని, ఇట్టి దేశ వ్యాప్త సమ్మెను సింగరేణిలో కూడా జయప్రదం చేయాలని, సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ప్రతి ఒక్కరు జూలై 9న దేశవ్యాప్త సమ్మెకు మద్దతు తెలుపుతూ సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో స్వాతంత్ర్యం రాక ముందు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులుగా మార్చడాన్ని దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని, నాలుగు లేబర్ కోడ్‌లను సింగరేణిలో అమలు చేస్తే కార్మిక వర్గం అనుభవిస్తున్న అనేక హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, సింగరేణి లో సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ముఖ్యంగా నూతన బొగ్గు గనులు ఏర్పాటు, సొంత ఇంటి పథకం, మారుపేరుల సమస్య, పెర్క్స్ పై ఆదాయపన్ను, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం చెల్లింపు, ప్రతి కార్మికునికి కనీస పెన్షన్ 9 వేలు మరియు ఇతర పలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్మిక సమస్యల పరిష్కారానికి కార్మికులందరు సమ్మె విజయవంతం చేసి సింగరేణి కార్మికుల సత్తా కేంద్ర ప్రభుత్వానికి చూపాలని కార్మిక సంఘం నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీతారామయ్య, సుధాకర్, ఐఎన్టీయూసీ త్యాగరాజన్, రజాక్, సి.ఐ.టి.యు తుమ్మల రాజిరెడ్డి, విజయ గిరి శ్రీనివాస్ , టీబీజీకేఎస్ కాపు కృష్ణ , మాదాసు ఈశ్వర్ , బ్రాంచ్ నాయకులు , అన్ని గనుల ఫిట్ కార్యదర్శిలు, ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# విప్లవోద్యమ నేత డి.వి. ఆశయాలు కొనసాగిద్దాం ...

**- సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం**



**కొత్తగూడెం టౌన్, జూన్ 28 - ప్రభాతవార్త:**

విప్లవోద్యమ నేత, శ్రామికవర్గ యోధుడు, ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి డి.వి.కృష్ణ ఆశయాలు కొనసాగించాలని సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెంలో స్థానిక పార్టీ కార్యాలయంలో డి.వి. కృష్ణ మూడవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి నాయకులు నివాళులు అర్పించి మాట్లాడారు. మార్క్సిస్టులెనినిస్టు సైద్ధాంతిక, రాజకీయ దృక్పథం, విధానం నిండుగా కలిగినవాడని, నిర్మాణ దక్షుడని, అత్యంత ఆదర్శవంతమైన ఆచరణ గలవాడని కొనియాడారు. లేబర్ డిపార్ట్మెంట్ లో చేస్తున్న ఉద్యోగం వదిలి 196-970ల నుంచి విప్లవబాటలో సుదీర్ఘంగా 52 ఏండ్లకు పైగా ధృఢంగా నిలబడి నడిచినా ఆయన విద్యమస్ఫూర్తి అందరికి ఆదర్శమని తెలిపారు. 1980ల నుంచే విప్లవ కమ్యూనిస్టు ఉద్యమంలోని ఆచరణకు సాధ్యంకాని విషయాలనూ, రాజకీయ, సైద్ధాంతిక లోపాలనూ ఎత్తిచూపుతూ ఎంతో దృఢంగా పోరాడిన నాయకుడని ఒక్క సైద్ధాంతిక వేత్తగానే కాకుండా, నిజామాబాద్ జిల్లాలో కుల అణిచివేతకు వ్యతిరేకంగా పోరాటాన్ని నిర్మించాడని,బీడీ కార్మికోద్యమాన్ని, రైతాంగ ఉద్యమాన్ని నిర్మించాడన్నారు. సిరిసిల్లా ఉద్యమానికి పునాదిగా నిలిచిన నిమ్మపల్లి పోరాటాలు నిర్మించినవాడని ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. సమానత్వం కోసం, స్వేచ్ఛా, సౌభ్రాతృత్వాల కోసం, హక్కుల కోసం, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతామని శపథం చేద్దామని,ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుతూ సోషలిస్టు సమాజ స్వప్నాలతో ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటాత్ కృష్ణ ,అమరలపూడి రాము , రూపిరెడ్డి మధుసూదన్ రెడ్డి, జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ, డివిజన్ నాయకులు ఎం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న దేశవ్యాప్త సమ్మె

**- అన్ని కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పిలుపు**

**- విలేఖరుల సమావేశంలో జేఏసీ నాయకులు**



**కొత్తగూడెం టౌన్, జూన్ 28 - ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, నాలుగు లేబర్‌కోడ్‌ల రద్దుకై వచ్చేనెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక శేషగిరిభవన్‌లో ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, సిఐటియు అనుబంధ సింగరేణి సంఘాలు, టిబిజికెఎస్ ఆధ్వర్యంలో శనివారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య..ఐఎన్ టీయూసీ త్యాగరాజన్.. సీఐటీయూ రాజిరెడ్డి.. టీబీజీకేఎస్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణలు పాల్గొని మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం కార్మిక విధానాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9న భారతదేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ ఆధ్వర్యంలో ఒక రోజు సమ్మె చేపట్టడం జరిగిందని అన్నారు. కార్మిక సంక్షేమం కోసం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి బిజేపీ మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా అమల్లోకి తీసుకొచ్చిందని, కార్మిక సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు లేని పరిస్థితి రాబోతున్నదని అన్నారు. బార్గేయినింగ్ చేసే అవకాశం ఉండదు.. దీనికి వ్యతిరేకంగా ఒక రోజు టోకెన్ సమ్మెతప్పదన్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి పోరాటాలు చేస్తున్నామని, పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా. కార్మిక వర్గం వ్యతిరేకంగా. హెచ్చరిక సమ్మె మాత్రమే..అవసరమైతే దీర్ఘకాలిక పోరాటం చేస్తాం కార్మిక వర్గ చైతన్యం కోసం సమ్మె చేస్తున్నామన్నారు. జీతాల కోసం కాదు బతుకుల కోసం చేస్తున్న సమ్మెలో కార్మిక వర్గం కదం తొక్కాల్సిన అవసరం ఉందని, అన్ని కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చి అన్ని వర్గాల ప్రజలు కార్మిక,రైతు రాజకీయ పార్టీలు 50 కోట్ల మంది సమ్మెలో పీఎఫ్ 50 శాతం ఓట్లు సాధించిన వారికి మాత్రమే గుర్తింపు సంఘం ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. జులై 9న కార్మిక జేఏసీ ప్రజల సంక్షేమం భద్రత బతుకు తెరువు చూపించాలని, 44 లేబర్ కోడ్ చట్టాలను కుదించి..4 లేబర్ కోడ్ చట్టాలను అన్ని రకాలుగా కార్మికులు తిప్పికొట్టాలని, దేశంలో కార్మిక , అసంఘటిత కార్మికులు 50 కోట్ల మంది ప్రజలు ఒకరోజు సమ్మెలో పాల్గొంటున్నారన్నారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : డీపీవో

**రుద్రంపూర్, జూన్ 28 - ప్రభాతవార్త:**



వర్షాకాలంలో దోమలు తబలకుండా పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని డిపిఓ చంద్రమౌళి అన్నారు. శనివారం పంచాయతీలోని ధన్వాద్ పంచాయతీలో సందర్శించి పంచాయతీ అధికారులకు మెడికల్ సిబ్బందికి సూచనలు చేశారు. గత రెండు రోజుల క్రితం మూడు డెంగు కేసులు నమోదయినట్టు తన దృష్టికి వచ్చిందని ప్రధానంగా డెంగ్యూ దోమల ద్వారా వ్యాప్తి చెందుతుందని దీనిని కట్టడి చేయడానికి పారిశుధ్యం పై శ్రద్ధ చూపించాలని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. కాలువల్లో నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని పంచాయతీ అధికారులకు సూచించారు వర్షాకాలం నేపథ్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పరిశుద్ధ పనులు ముమ్మరం చేయాలని అన్నారు. మీరు వెంట సెక్రటరీలు ఉపేందర్, నరేందర్ ,నర్మద ,షర్మిల మెడికల్ సిబ్బంది ఉన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# శభాష్ విశ్వామిత్ర అని అభినందించిన భద్రాద్రి జిల్లా కలెక్టర్..

**కొత్తగూడెం టౌన్, జూన్ 28 - ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణ కొరకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిరంజీవి మూడు విశ్వామిత్ర చౌహాన్‌ను కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు. ఈనెల తొమ్మిదో తేది నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ అధికారి క్రిష్ణ గౌడ్‌కు అడవుల నుండి సేకరించిన వివిధ రకాల వృక్ష జాతికి సంబంధించిన లక్షలాది గింజలను ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి అందజేసినందుకు గాను ప్రశంసిస్తూ ప్రశంస పత్రంను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్‌తో ఆదేవిధంగా జిల్లా అటవీ శాఖ అధికారితో కలిసి ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మామిడి మొక్కలు నాటారు. ఈసందర్భంగా కలెక్టర్, డీఎఫ్‌వోలు ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. మొక్కలు నాటిన వారిలో భద్రాచలం ఐ టి డి ఏ పీ ఓ రాహుల్, ట్రైనీ కలెక్టర్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పదోన్నతిపై వెళ్తున్న అధికారికి సన్మానం



**కొత్తగూడెం టౌన్, జూన్ 28 - ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ కార్పొరేట్ హెడ్ ఆఫీస్‌లో టీ.వెంకట్రామిరెడ్డి, భూపాల్‌పల్లి నుండి హెడ్ ఆఫీస్ కు జి.ఎం,హెచ్.ఆర్.డి.గా పదోన్నతిపై వచ్చిన సందర్భంగా అలాగే డి.వెంకటేశ్వర్లు మణుగూరు నుండి కార్పొరేట్ హెడ్ ఆఫీస్ కు సివిల్ జీ.యం,గా పదోన్నతిపై వచ్చిన సందర్భంగా ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో వారిని మర్యాదపూర్వకం గా కలిసిన ఐఎన్టియుసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు,కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరావు, ఐఎన్టియుసి నాయకులు అందరూ కలిసి హెచ్ఆర్డి జీఎం మరియు సివిల్ జీ.ఎం,లకు హెడ్ ఆఫీస్ నందు పూల బొకే ఇచ్చి శాలువతో స్వాగతించడం జరిగింది. వక్తలు మాట్లాడుతూ హెచ్ఆర్డి, మరియు సివిల్ నుండి ఉద్యోగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని జీ.ఎం లను కోరడమైనది, ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరావు,చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్.కె గౌస్, ఫిట్ కార్యదర్శులు చిలుక రాజయ్య,గోపు కుమార స్వామి, ఎం.డి.సత్తార్ పాష,శనగరపు కుమార్, సెంట్రల్ మరియు బ్రాంచ్ కార్యదర్శిలు, విప్లవ రెడ్డి,కాసర్ల సమ్మయ్య, సీతారామరాజు,పోషం శ్రీనివాస్,ఎం.కొమురయ్య, కాల్వల శ్రీనివాస్, అజార్ ఖాన్, సురేష్, నాయకులు భాను కమల్,సత్యనారాయణ,నాయకులు, కార్యకర్తలు, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## 'కాంగ్రెస్‌కు పిండ ప్రధానం' కార్యక్రమానికి తరలి రావాలి

**- రేపు జరిగే చలో పూసుగూడెంను విజయవంతం చేయండి**

**- సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు రాజుగౌడ్, కాంపెల్లి కనకేష్, సింధుతపస్వీ**

పాల్వంచ, జూన్ 28 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావుల పిలుపుమేరకు ఈ నెల 30వ తేది సోమవారం నాడు జరగనున్న ములకలపల్లి మండలం, పూసుగూడెం గ్రామం దగ్గర గల సీతారామ ప్రాజెక్టు పంపు హౌస్ 2 వద్ద కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమాన్ని పాల్వంచ పట్టణ, మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, జిల్లా మహిళా నాయకురాలు కాలేరు సింధు తపస్వి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను సస్యశ్యామలం చేయాలని, రైతాంగాన్ని ఆదుకోవాలనే లక్ష్యంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అమ్మగారిపల్లి వద్ద సీతారామ ప్రాజెక్టును మొదలుపెట్టి 18 వేల కోట్ల రూపాయలతో సుమారు 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని 10 శాతం పనులు మిగిలి ఉండగా 2023 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గత 18 నెలలుగా ఈ యొక్క ప్రాజెక్టు పనులను పట్టించుకోవడం మానేసిందని కానీ గత సంవత్సరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ములకలపల్లి మండలంలోని పూసుగూడెం వద్ద నిర్మించిన పంప్ హౌస్ 2 వద్దకు వచ్చి హంగు, ఆర్భాటాలతో సీతారామ ప్రాజెక్టును ప్రారంభించడం ఆ తర్వాత మిగిలిన 10 శాతం పనులను చేయించకపోవడం ఈ ప్రాంత రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎంత ప్రేమ ఉన్నదో అర్థమవుతుందని, అంతేకాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించినటువంటి ఈ ప్రాజెక్టు సాగునీటిని ఈ జిల్లా రైతులకు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రులు వారు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి నియోజకవర్గాలకు, వారి జిల్లాకు మరియు నల్గొండ జిల్లాకు తరలించకపోవడం బాధాకరమని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎటువంటి సాగునీరు అందుబాటులో లేదని సీతారామ ప్రాజెక్టు నీరు వస్తేనే ఇక్కడి రైతులకు సాగునీరు అందుతుందని ఖమ్మం, నల్గొండ జిల్లాలకు సాగర్ జలాలు అందుబాటులో ఉన్నా గాని భద్రాద్రి జిల్లా నుండి సాగునీరు ఇక్కడ రైతులకు ఇవ్వకుండా తరలించుకుపోవడం బాధాకరమని తక్షణమే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని ఆతరువాతే ఖమ్మం, నల్గొండ జిల్లాలకు తీసుకువెళ్లాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 30వ తేదీన కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమం అనంతరం జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు రైతులు ప్రతిరోజు తీవ్ర ఆందోళనలు చేపడుతామని హెచ్చరిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, కొత్తచెరువు హర్షవర్ధన్, కొట్టే రాఘవేంద్ర (రవి), ఆలకుంట శోభన్, గంగాధరి పుల్లయ్య, తోట లోహిత్ సాయి, దరిమెళ్ళ మురళీకృష్ణ, గిద్దలూరి శివ సాయి, కూరెల్లి మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దుకూరు మంగళబోడులో ప్రత్యేక వైద్య శిబిరం వ్యక్తిగత పరిశుభ్రతతోనే అనారోగ్యాలు దూరం

**- ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రియాంక**

చంద్రుగొండ ప్రభాతవార్త :




మండల పరిధిలోని మద్దుకూరు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న మంగళబోడు గ్రామంలో శనివారం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. ముందుగా జ్వరం పీడితులను గుర్తించి రక్త నమూనాల సేకరించి ల్యాబ్ కు తరలించారు. అనంతరం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించి గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు, టీకాలు వేశారు. అనంతరం గ్రామస్తులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పిల్లలకు యుక్త వయసు వచ్చేవరకు మంచి పోషకాహారం అందించడం ద్వారా వయసుతోపాటు ఎత్తు, బరువు, పెరుగుతారన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధులు దరిచేరవన్నారు. అలాగే తల్లులు చేతులు శుభ్రత కుటుంబం ఆరోగ్యాన్ని కాపాడుతుందన్నారు. బహిర్గభూమికి వెళ్లి వచ్చినప్పుడు వంట చేయడానికి ముందు ప్రతి ఒక్కరు చేతులను సబ్బుతో కడుక్కోవాలన్నారు ముఖ్యంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలు విరోచనాల బారిన పడితే వెంటనే ఓఆర్ఎస్ ద్రవాన్ని తాపించాలన్నారు. అలాగే ఏదైనా అనారోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ప్రకాష్ రావు ఆరోగ్య కార్యకర్త భవాని హెల్త్ అసిస్టెంట్ రామదాసు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ట్రైనీ కలెక్టర్

చంద్రుగొండ ప్రభాతవార్త :



చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ట్రైనీ కలెక్టర్ సౌరత్ శర్మ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో ఉన్న అటల్ టింకరింగ్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ పరిశీలించారు. అనంతరం విద్యార్థుల వద్దకు వెళ్లి పాఠశాలలో విద్యాబోధన ఎలా జరుగుతుందని, మధ్యాహ్న భోజనం ఎలా ఉంది, అని నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు అద్భుతంగా ఉన్నాయని. ముఖ్యంగా ల్యాబ్ ను మంచిగా ఉపయోగించుకొని సైన్స్ పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఏమైనా సైన్స్ పరికరాలు కావాలంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పాఠశాల మొత్తం కలియతిరిగి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎండి వాజీద్, అకాడమిక్ మానిటింగ్ అధికారులు నాగరాజు, శేఖర్, సీఎంఓ ఎస్కే సైదులు, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మధుసూదన్ రావు, లక్ష్మణరావు, సృజన, కైసర్ బేగం, కాంప్లెక్స్ సిఆర్పి సేవియా, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు నిత్యావసరాలు అందజేత

కొత్తగూడెం టౌన్, జూన్ 28 - ప్రభాతవార్త:



తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రామాంజనేయ కాలనీ గ్రామపంచాయతీ 16 మంది పారిశుద్ధ్య కార్మికులకు సభ్యులు యం సీతారామ శాస్త్రి ద్వారా అమెరికా వాసులు బ్రహ్మశ్రీ మారేపల్లి నాగ వేంకట శాస్త్రి, జనయిత్రి దంపతుల ఆర్థిక సహకారంతో ఒక్కొక్కరికీ 1000 రూపాయలు విలువైన నిత్యావసర సరుకులు, చీరలు, టీషర్టు లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ... శాస్త్రి విజ్ఞాపనతో వెంటనే స్పందించి మా అసోసియేషన్ ద్వారా సేవలను అందించడం చాలా గొప్ప విషయం అని ఇలాంటి కార్యక్రమాలకు ఇక ముందు కూడా స్పందించాలని కోరుతూ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపారు. సెక్రటరీ సురేష్ కుమార్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ధర్మారావు ,మైనేని నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, గురుమూర్తి,సత్యానందం, అబ్దుల్ రషీద్,నసీరుల్లా, మాజీ సర్పంచ్ సరితా జ్ఞానమూర్తి, ఎంపీడీవో సత్యనారాయణ. రమేష్ పంచాయతీ కార్యదర్శి, కాలనీ వాసులు శేషు కుమారి, వనజ పాల్గొన్నారు.




## కేటీపీఎస్‌లో జరిగిన ప్రమాదనికి యాజమాన్యమే బాధ్యత వహించాలి

**- సుబ్బారావు కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి**

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**

పాల్వంచ, జూన్ 28 - ప్రభాతవార్త:




పాల్వంచ కేటీపీఎస్ లో నిన్న జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత కేటీపీఎస్ యాజమాన్యానిదే అని బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం పాల్వంచ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నిన్న కేటీపీఎస్ ప్రమాదంలో మరణించిన సుబ్బారావు కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం మరియు కుమారుడికి ఇంజనీరింగ్ స్థాయి ఉద్యోగం జెన్కో యాజమాన్యం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ యొక్క ప్రమాదానికి కారణం నిర్లక్ష్యంగా హైడ్రోజన్ సిలిండర్ నిర్వహణ, నిపుణులైన వారి పర్యవేక్షణలో చేయాల్సిన పనులని ఆర్టిజన్ కార్మికులతో చేయించడం, అదేవిధంగా కమర్షియల్ సిలిండర్లు వాడాల్సిన దగ్గర డొమెస్టిక్ సిలిండర్లను వాడటం ఇటువంటి సంఘటనల కారణంగానే ప్రమాదం జరిగిందని,ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా జెన్కో యాజమాన్యం చర్యలు చేపట్టాలనీ డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్యా రవి నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్సులు నాగరాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అనుబోస్ మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో మెగా డ్రైవ్

పాల్వంచ, జూన్ 28 - ప్రభాతవార్త:

స్థానిక అనుబోస్ మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు బెంగుళూరు ఎస్ఎస్ఈ ప్రొటెక్ కంపెనీ వారిచే మెగా డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ డ్రైవ్‌లో 110 మంది నియమితులవ్వడం జరిగింది. బీటెక్ ఫైనల్ ఇయర్ కంప్లీట్ అయిన వెంటనే ఉద్యోగాల్లో జాయిన్ అవ్వడానికి కావాల్సిన పత్రాలను కూడా అందజేశారు. గత రెండు, మూడు నెలల్లో వివిధ కంపెనీలు నిర్వహించిన నియమాల్లో నియమితులైన ఎంతో మంది విద్యార్థినులను కళాశాల చైర్మన్ డాక్టర్ టి.భరత్‌కృష్ణ, టి.అవని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రవి మాట్లాడుతూ... తమ కళాశాలలో చదివే విద్యార్థినులకు విలువలతో కూడిన విద్యను, ఉపాధి అవకాశాలకు కావాల్సిన నైపుణ్యాన్ని మొదటి సంవత్సరం నుంచే అందజేస్తున్నామని, ఈ అవకాశాలను ఉపయోగించుకొని నియమితులైన విద్యార్థినులను అభినందించారు. కళాశాల విద్యార్థినులు ఎంపిక కావడం పట్ల డైరెక్టర్ ఎన్‌వీ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ వెంకన్న హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిద డిపార్ట్‌మెంట్ విభాగాధిపతులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ సుధీకర్‌కుమార్, ఎల్.ప్రశాంత్ పాల్గొన్నారు.



# పత్తి కొనుగోలు నుండి తప్పుకునేందుకు కేంద్ర ప్రభుత్వం

**- నల్ల చట్టాల అమలులో ఒక భాగం**

**- కార్పొరేట్లకు దోచి పెట్టేందుకు ప్రయత్నం**

**జూన్ 28 ప్రభాతవార్త ఎర్రుపాలెం:**

దేశంలో మార్కెట్లను ప్రైవేటుకరపరచి పత్తి కొనుగోళ్ల నుండి ప్రభుత్వం తప్పుకునేందుకు ప్రయత్నం చేస్తుందని రైతు పంట అమ్ముకునే హక్కును కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని రైతు వ్యతిరేక నల్ల చట్టాలను కార్పొరేట్ల కోసం మరో రూపంలో అమలులోకి తెచ్చేందుకు మోడీ ప్రభుత్వం సిద్ధమైందని సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్ రావు విమర్శించారు. ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనము నందు రెండవ రోజు సిపిఎం పార్టీ మండల శిక్షణ తరగతులు శనివారం నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర రావు వ్యవహరించారు. ఉదయం పార్టీ నిర్మాణం పని పద్ధతులు అనే క్లాసును గోపాలరావు బోధించగా మతం మతోన్మాదం అనే అంశాన్ని పార్టీ జిల్లా కమిటి సభ్యులు,డిఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ బోధించారు. వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ద్వారా పత్తిని కొనుగోలు చేస్తున్న విధానానికి స్వస్తి పలికి తన గుత్తేదారులకు పంచి పెట్టేందుకు కొనుగోల నుండి తప్పు కొనేందుకు ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. మతాన్ని తెరపైకి తెచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశ సంపదను బడా పెట్టుబడిదారులకు దోచి పెట్టేందుకు అన్ని రకాల సహాయం చేస్తుందని




విమర్శించారు. బిజెపిని ఓడించటమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు పలు రకాల హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటి అమలు పరచటంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు తీర్పు ప్రకటించిన నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ భవిష్యత్ కర్తవ్యాలు గురించి బోధింస్తూ స్థానిక సమస్యల పై పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గామాసు జోగయ్య, దూదిగం బసవయ్య,సగుర్తి సంజీవరావు,గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు,షేక్ లాలా, జార్జి టెన్నిషన్, షేక్ నాగుల్ మీరా, నాగులవంచ వెంకట్రామయ్య,చిత్తారు కిషోర్,గవరరాజు రాములు,కూడెల్లి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# టేకు ప్లాంటేషన్ వద్ద రామన్నగూడెం వాసుల ధర్నా

**అశ్వారావుపేట రూరల్, జూన్ 28 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామ ఆదివాసీలు శనివారం టేకు ప్లాంటేషన్ వద్ద ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. రామన్నగూడెం రెవెన్యూ సర్వే నెంబర్ 30, 36, 39లో గల మా పట్టా భూములను ఆదివాసీలకు అప్పగించకుండా అటవీ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వెంటనే అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రోడ్డు బైఠాయించి ఆందోళన చేశారు. దీంతో



రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి.

# కేటీపీఎస్‌లో కొత్త ప్రాజెక్టుపై డిప్యూటీ సీఎం సమీక్ష

**- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు**

**పాల్వంచ టౌన్, జూన్ 28 - ప్రభాతవార్త:**

విద్యుత్ ఉత్పత్తిపై విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులతో ప్రజాభవన్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో రామగుండం, కేటీపీఎస్‌లకు ప్రత్యామ్నాయంగా కొత్త ప్రాజెక్టుల ప్రణాళిక సిద్ధం చేయాల్సిందిగా ఉన్నతాధికారులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి



విక్రమార్క ఆదేశించారు. దీంతో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు హర్షం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు పాల్వంచ కేటీపీఎస్ ఆవరణలో మరో కొత్త ప్రాజెక్టు రాబోతుందని, ఈ ప్రాజెక్టులో పాల్వంచకు పూర్వవైభవం రానుందని అన్నారు.

# రఘునాథ్ రెడ్డికి ఘన నివాళులు

***చిట్యాల, జూన్ 28, ప్రభాతవార్త***

మున్సిపాలిటీ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కళ్లెం రఘునాథరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మృతదేహం పై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎస్కె ఇబ్రహీం, రెముడాల మధు, గంటా శ్రీనివాసరెడ్డి, చొల్లేటి శ్రీకాంత్, జిట్ట చంద్రకాంత్ తదితరులున్నారు.



# అండర్ పాస్ పరిశీలించిన బిజెపి నాయకులు

***చిట్యాల, జూన్ 28, ప్రభాతవార్త***

చిట్యాల లో జాతీయ రహదారిపై కొనసాగుతున్న ఫ్లైఓవర్ పనులలో భాగంగా స్థానిక బస్టాండ్ ఎదురుగా అండర్పాస్ పనులను బిజెపి నాయకులు పరిశీలించారు. పనులను పరిశీలించిన వారిలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి మాస శ్రీనివాస్, చిట్యాల పట్టణ బిజెపి అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు ముక్కామల పరమేష్ తదితరులు ఉన్నారు.



# ఎంఈఓ కు వినతి పత్రం

***హాలియా, ప్రభాతవార్త, జూన్ 28:***

ప్రైవేట్ పాఠశాలలో 2009 విద్యా హక్కు చట్టం ప్రకారం 25!! సీట్లు కేటాయించాలని , ప్రభుత్వం ఆ యొక్క సీట్లను అనుముల మండల పరిధిలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలో సీట్లు ఇవ్వాలనీ ధర్మ స్టూడెంట్స్ యూనియన్ నల్గొండ జిల్లా కమిటీ తరఫున డిమాండ్ చేస్తూ అనుముల మండలం ఎం ఈ ఓకి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల అధిక పీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే మొట్టమొదటి అవకాశంగా తల్లిగాని తండ్రి గాని లేని వారికి మరియు నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు అవకాశాలు కల్పించి , సీట్లు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో డి ఎస్ యు నల్గొండ జిల్లా కన్వీనర్ సురేష్ , తదితరులు పాల్గొన్నారు.




# ఆదర్శ ఉపాధ్యాయులను అభినందించిన మండల విద్యాశాఖ అధికారి

**బోనకల్, ప్రభాతవార్త:**



తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించిన యు. గంగాభవాని పిఎస్ నారాయణపురం (ఎస్సీ), గంగుల .పావని పిఎస్ నారాయణపురంలను బోనకల్ మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య శనివారం నాడు టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలోజానకీపురం ఉన్నత పాఠశాలల్లో జరిగిన సన్మాన కార్యక్రమంలో అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ మండల విద్యాశాఖ అధికారి డి. పుల్లయ్య మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఆదర్శంగా నిలిచారని అన్నారు. వీరితోపాటు జానకిపురం ఉన్నత పాఠశాలలో ఒక ప్రభుత్వ ఉద్యోగి కూడా తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయించడం శుభపరిణామని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని ప్రభుత్వం ఇచ్చే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధిలో కీలకపాత్ర వహించాలని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ, జిల్లా నాయకులు సదాబాబు, మండల అధ్యక్షులు గార్లపాటిచిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి.గోపాల్ రావు, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పద్మారాణి, ఎల్ .కాంతారావు, జి . శ్రీనివాసరావు, ఏ. నాగేందర్, రత్నాకర్, కె.యోహన్, పిడి హర్షిత , బేబీ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**- టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ**

**రుద్రంపూర్, జూన్ 28 - ప్రభాతవార్త:**



కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు ఈ సమ్మెతో కలగాలని టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ అన్నారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం సత్తుపల్లి జేవిఆర్ ఓసీలో ఏర్పాటు చేసిన కార్మిక యూనియన్ల జేఏసీ సమావేశంలో మాట్లాడారు. కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ సమ్మెతో కనువిప్పు కలగాలని చెప్పారు. 44 కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని వ్యతిరేకించారు. కార్పొరేట్ సంస్థలకు కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్రను ఖండించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు మరియు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నాయకులు సెంట్రల్ కమిటీ మెంబర్ ఈశ్వర్, ఫిట్ సెక్రెటరీ పిచ్చయ్య, జి.ఎస్ శ్రీనివాస్, ఆంజనేయులు, బ్రాంచ్ సెక్రటరీలు, చంద్రశేఖర్, తిరుపతి, అశోక్, పి పి రాజు, సాగర్, కాజా భక్ష, పూర్ణ, పాల్గొన్నారు.

## ఉపాధిహామీలో అధిక వేతనం పొందేందుకు కనీసం 5 నుంచి 6 గంటలు పనిచేయాలి

- పంచాయతీ, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలకు స్థలాలు గుర్తించాలి
- వనమహోత్సవంలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలి
- సమీక్షా సమావేశంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్



కొత్తగూడెం, జూన్ 28 – ప్రభాతవార్త: స్థానిక ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్ని మండలాల ఎంపీడీవోలు, మండల ఏఈ పీఆర్‌లు, ఉపాధి హామీ పథకం ఏపీవోలతో సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించిన యావరేజ్ వేజ్ రేట్‌ను గురించి మాట్లాడారు. అన్ని మండలాల్లో ఉపాధి హామీ పథకం వేతనదారులకు అధిక వేతనం పొందేందుకు కనీసం రోజుకు 5 నుంచి 6 గంటలు పనిచేసేటట్లు చూడాలని, సరైన మార్కింగ్ ద్వారా కనీస వేతనం రోజుకు రూ.300 వచ్చేటట్లు చూడాలని, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు స్థలాలు గుర్తించిన వాటిని వెంనే పని ప్రారంభించాలని, స్థలాలు గుర్తించని వాటికి వెంటనే గుర్తించాలని, ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ చేశారు, రాబోయే వారం రోజుల లోపల ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ పేరాలకు సంబంధించిన రిప్లైలు పంపించాలని, వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇరిగేషన్ చెందిన బండ్ కెనాల్స్‌లో ఇరువైపులా పెద్ద స్థాయిలో మొక్కలు నాటాలని చెప్పారు. ప్రతీ నర్సరీల్లో ఖాళీ సంచులలో ఈత, తాటి మొక్కలు పెంచాలని అధిక రులను ఆదేశించారు. జిల్లాలోని ఉపాధి హామీ పథకం వేతనదారులకు, స్వయం సహాయక సభ్యులను ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన పాలసీల్లో నమోదు చేయించాలని అధికారులను కలెక్టర్ కోరారు. ఉపాధి హామీపథకం అన్ని పనులు అనగా రోడ్ల నిర్మాణాలు, భూమి అభివృద్ధి పనులు మొదలైన పనులను ఈజీఎస్ నియమ నిబంధనలను అనుసరించి చేపట్టాలని, లేనియెడల క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పారు.




స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ ఫేజ్2లో భాగంగా కమ్యూనిస్టు శానిటరీ కాంప్లెక్స్ జిల్లాలో 16 మంజూరి చేయడం జరిగిందని, అందులో 4 మాత్రమే పని ప్రారంభించడం జరిగిందని, మిగిలిన 12 పనులను 3 రోజుల్లో ప్రారంభించాల్సిందిగా ఆదేశించడం జరిగిందని, డ్రైన్ యండ్ కమ్యూనిటీ సోక్ పిట్స్ 429 మంజూరి తీసుకోవడం జరిగిందని అన్నారు. వీటిని వారం రోజుల్లో ప్రారంభించాల్సిందిగా తెలియజేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్, 2025 సర్వేలో భాగంగా అన్ని ఇండ్లకు ఇంకుడు గుంటలు నిర్మించాలని, గ్రామాల్లో పరిసరాల పారిశుధ్యంను మెరుగు పర్చాలని, పంచాయతీల్లోని ప్రభుత్వ కార్యాలయాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో విద్యాచందన, జెడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీణివాసరావు, జిల్లా పంచాయతీ ఇంజనీరింగ్ అధికారి సత్యనారాయణ, భద్రాచలం డివిజన్ ఈఈ పీఆర్ , ఏడీఆర్‌డీవో రవి, ఎంపీడీవోలు, మండల పీఆర్ ఏఈలు, ఉపాధి హామీ పథకం ఏపీవోలు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన కామేపల్లి మండల పశు వైద్యశాల

-అవస్థలు పడుతున్న రైతులు, సిబ్బంది
-దీర్ఘకాలంగా నెలకొన్న సమ పట్టించుకోని పాలకులు, అధికారులు
-నూతన భవనం మంజూరు చేసి నిర్మించి అవస్థలను తొలగించాలి
-రైతులు, గ్రామస్తుల డిమాండ్

కామేపల్లి, జూన్ 28 ప్రభాతవా ర్త : మండల కేంద్రమైన కామేప ల్లి లోని ప్రభుత్వ ప్రధాన పశు వైద్యశాల శిథిలావస్థకు చేరి ప్ర మాద భరితంగా ఉంది.ప్రభు త్వం వైద్యశాలకు సొంత భవనం నిర్మించి దాదాపు ఐదు దశాబ్దాలు కావస్తుం డటంతో శిథిలావస్థకు చేరింది. వర్షం వస్తే కురిసి వైద్యశాల లోపల నీటి ప్రవాహం కొన సాగుతుంది.స్లాబ్ పెచ్చులు ఊడి పడుతున్నాయి.దీంతో వైద్యశాలలో ప్రమాద భరిత పరిస్థితులు నెలకొనడంతో డాక్టర్,సిబ్బంది తీవ్ర అవస్థలు పడుతుండటం తో పాటు ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగు తుందోనని భయాందోళ న చెందుతున్నారు.అరి చేతిలో ప్రాణాలు పెట్టుకుని బిక్కు బిక్కు మంటూ పశువైద్య సేవలను అందిస్తూ రైతులను ఆదుకుంటున్నారు.శిథిలావస్థ కు చేరిన భవనాన్ని తక్షణమే తొలగించి నూతన భవనాన్ని ప్రభుత్వం మంజూరు చేసి ని ర్మించి అవస్థలను తొలగించాలని రైతులు,గ్రామస్తులు,మండ ల రైతు ప్రతినిధి కొనకంచి శంకర్ రావు శనివారం డిమాం డ్ చేశారు.వైద్యశాలలో దీర్ఘకా లికంగా ఈ సమస్య నెలకొన్న ప్పటికీ పాలకులు గాని,అధికా ర యంత్రాంగం గాని పట్టించు కోకపోవడం పట్ల తీవ్ర అసహ నాన్ని వ్యక్తం చేశారు.ఇప్పటికై నా ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి మండల పశువైద్యశా లకు నూతన భవనం మంజూ రు చేసి నిర్మించాలని,ప్రమాద భరితంగా శిథిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు.లేని యెడల ఆందోళన చేస్తామని హెచ్చరిం చారు.పశువైద్యశాలకు విద్యుత్ సదుపాయం, వ్యాక్సి న్ నిల్వ సదుపాయం, మూత్రశాలలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. గ్రామాల్లో టీకాలు,ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించే సమయంలో వినియోగించే పశువులను కట్టేసే బోనులను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని రైతాంగం కోరుతుంది.





డాక్టర్ వివరణ:

ఈ విషయమై మండల పశువైద్యాధికారి డాక్టర్ జి. నాగులు ను ప్రభాతవార్త వివరణ కోరగా వైద్యశాలలో నెలకొన్న సమస్యలను అంగీకరించారు. అట్టి సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే పలుమార్లు రైతులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో పాలక ప్రజా ప్రతినిధులకు, అధికార యంత్రంగానికి విన్నవించినట్లు తెలిపారు.

## మరమ్మత్తులు, వాతావరణ మార్పుల కారణంగానే విద్యుత్ అంతరాయం

-విద్యుత్ శాఖ భద్రాచలం డీఈ జీవన్‌కుమార్

సారపాక, ప్రభాతవార్త : ఇటీవల కాలంలో బూర్గంపహాడ్ మండలం సారపాక నందు వరుస విద్యుత్ అంతరాయం ఏర్పడిందని, ఈ అంతరాయానికి కారణం మరమ్మత్తులు, వాతావరణ మార్పుల కారణంగా ఇన్సులేటర్లు, డిస్కుఫెయిల్ వంటివి జరిగాయని విద్యుత్ శాఖ భద్రాచలం డివిజనల్ ఇంజనీర్ జీవన్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత రెండు నెలలుగా సారపాక, బూర్గంపహాడ్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ల మధ్య కొత్తగా 33 కేవీ ఇంటర్ లింకింగ్ లైన్ వేయడం జరిగిందని, దీనిలో భాగంగా విద్యుత్ వినియోగదారులకు పత్రిక ప్రకటన ద్వారా అంతరాయం యొక్క విషయాన్ని ముందుగానే తెలియజేశామని అన్నారు. గత రెండు, మూడు రోజుల్లో వాతావరణ మార్పుల వల్ల కొన్ని చోట్ల ఇన్సులేటర్లు, డిస్కుఫెయిల్ అవ్వడం వలన అక్కడక్కడ అంతరాయాలు జరిగాయి తప్ప ఎటువంటి విద్యుత్ కోతలు లేవని, అలాగే మా యొక్క సిబ్బంది వినియోగదారులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటున్నారన్ని స్పష్టం చేశారు. వారి యొక్క నెంబర్లను కూడా ముఖ్యమైన ప్రదేశాల్లో పంచాయతీ ఆఫీసుల దగ్గర ప్రదర్శించడం జరిగిందని అన్నారు. ఎటువంటి విద్యుత్ అంతరాయం ఉన్నా, మరే ఇతర సమస్య ఉన్నా 1912 నెంబర్‌ను సంప్రదించి తెలియజేయాలన్నారు.



## రామాలయంలో నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శనివారం కాకినాడ్‌కు చెందిన శ్రీసత్య అను రాధ రూ.1,01,116లు విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం కుటుంబసమేతంగా విచ్చేసిన ఈమె ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ గుంజా శ్రీనివాస్ ఉన్నారు.

## సింగరేణి ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శం

- సింగరేణి ఉద్యోగి కుటుంబానికి రూ.1.2 కోట్ల ప్రమాద బీమా చెక్కు అందజేత
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

కొత్తగూడెం, జూన్ 28 – ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణిలో అమలు జరుపుతున్న ఉచిత ప్రమాద బీమా పథకం కింద ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన ఒక కార్మికుని కుటుంబానికి రూ.1.20 కోట్ల బీమా సొమ్ము చెక్కును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అందజేశారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ ఫూలే ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ చెక్కును మృతి చెందిన రామగుండం1 ఏరియాకు చెందిన సపోర్టు మెన్ పెండ్రి రంజిత్ కుమార్ భార్య లతకు అందజేశారు. సింగరేణి కార్మికుడు పెండ్రి రంజిత్ కుమార్కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శాలరీ ఖాతా ఉంది. ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి నామినీగా ఉన్న భార్య లతకు రూ.1.2 కోట్ల ప్రమాద బీమా కింద చెల్లించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో అమలు జరుపుతున్న రూ.1.2 కోట్ల ప్రమాద బీమా పథకం ప్రభుత్వ రంగ సంస్థలకే గాక అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయమైందన్నారు. అనుకోని ప్రమాదంలో కార్మికుడు మృతి చెందినట్లయితే అతని కుటుంబం వీధిన పడకుండా ఆర్థిక భరోసా కల్పించడం కోసం ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, రెడ్కో వైస్ ఛైర్మన్, ఎండీవినీలా, ఎస్ బీ ఐ డీజీఎం నీలాక్షి సింగ్, రీజనల్ మేనేజర్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు అందుబాటులో ఉండాలి

- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్

మణుగూరు, ప్రభాతవార్త : పెట్రోలింగ్, బ్లూకోట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఆయన శనివారం అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 100కు ఫోన్‌రాగానే తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా ఉండాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతిఒక్కరు కృషిచేయాలన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల భారినపడకుండా నిత్యం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తొలుత పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన పలుకేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి, సీఐ అశోక్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ఇరువురు జర్నలిస్టులకు రూ.20 వేల ఆర్థిక సహాయం

**టీయూడబ్ల్యూజె (టీజేఎఫ్) చేయూత**

**ఖమ్మం, జూన్ 28, ప్రభాత వార్త :**

ఖమ్మం జిల్లా కేంద్రంలో జర్నలిస్టులుగా పనిచేస్తున్న ఇరువురు జర్నలిస్టు లకు టీయూడబ్ల్యూజె (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి , యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు ల ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం చేసి ఔదార్యం చాటుకుంది. నమస్తే తెలంగాణ స్టాఫ్ ఫోటోగ్రాఫర్ బండారి మహేష్ తల్లి బండారి రమణ అనారోగ్య సమస్యతో శుక్రవారం మృతి చెందారు. ఖమ్మం లోని రేవతి సెంటర్ లో ఉన్న మహేష్ స్వగృహానికి శనివారం వెళ్లిన టీయూడబ్ల్యూజె (టీజేఎఫ్) జర్నలిస్టు బృందం ఆమె చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ మహేష్ కుటుంబాన్ని పరామర్శించి,సానుభూతి తెలిపారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చి తక్షణ సహాయంగా రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

**అధైర్యం పడొద్దు అండగా ఉంటాం...**

కామెర్ల వ్యాధితో ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతు న్నసాక్షి టివి ఛానల్ లో వీడియో జర్నలిస్టుగా పనిచేస్తున్న సతీష్ ను శనివారం టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్) బృందం పరామర్శించింది. జర్నలిస్టు ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. అధైర్యం చెందొద్దని యూనియన్ అండగా ఉంటోందని ఈ సందర్భంగా ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు భరోసా ఇచ్చారు. ఎలాంటి అవసరం ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు.మెరుగైన వైద్యం కోసం డాక్టర్లతో మాట్లాడతామని తెలిపారు. సతీష్ కు యూనియన్ తరుపున తక్షణ సహాయంగా రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకుంది. ప్రముఖ టీవీ యాంకర్ స్వేచ్ఛ మృతికి జర్నలిస్టుల బృందం



ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాక్షి టివి బ్యూరో చీఫ్ మహేందర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు,నరసింహ భట్ల శ్రీధర్ శర్మ, ఎలక్ట్రానిక్ మీడియా టౌన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు యలమందుల జగదీష్,అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, జిల్లా నాయకులు ఉట్ల వెంకట సాయికృష్ణ, గంటెలా కుమార్, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, సాయి, వీడియో జర్నలిస్టులు వద్దే వృద్ధి, గణేష్, సునీల్, హరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వఆసుపత్రుల్లో డెలివరీల సంఖ్య పెంచాలి

**-ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి**

**-సత్తుపల్లి ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ అనుదీప్**

**సత్తుపల్లి జూన్ 28 ప్రభాతవా ర్త**

ప్రభుత్వం పేదల వైద్యం కోసం అత్యంత ప్రాధాన్యతీస్తుందని ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య శాఖ సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శనివారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఆస్పత్రి అంతా కలియతిరిగి, స్కానింగ్ గది, జనరల్ ఓపి, డ్రెస్సింగ్ రూం, ఇంజక్షన్ రూం, ఎక్స్ రే రూం, డెంటల్ విభాగం, ఫార్మసీ, డయాలసిస్ వార్డులను లను పరిశీలించారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్, ఎన్సిడి సర్వే గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు గురించి అడిగి, సాధారణ ప్రసవాలు, సిజేరియన్ లేకుండా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. పిల్లల వైద్యులు ఉన్నారా, ఏ ఏ విభాగాల వైద్యుల అవసరం ఉన్నది అడిగి తెలుసుకున్నారు. స్కానింగ్, ఎక్స్ రే విభాగంలో టెక్నీషియన్ లు ఉన్నది, ఇంకా ఏమేం అవసరాలు ఉన్నది వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నాల్గవ తరగతి సిబ్బంది సరిపోను ఉన్నట్లు, కొత్త భవనానికి తగ్గట్లు పారిశుద్ధ్యానికి మరింత సిబ్బ ంది నియమించుకోవచ్చన్నారు. పారా మెడికల్ సిబ్బంది వివరాలు ను అందుబాటులో ఉన్న మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి కలెక్టర్ ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడా ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండాలని తెలుపుతూ, ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వైద్య సిబ్బందిని కలెక్టర్అడిగి తెలుసుకున్నారు. జనరల్ ఓపి ఆన్ లైన్ లో జరుగుతుందా, మాన్యువల్ గా జరుగుతుందా అని అడిగగా, రెండు విధాలుగా జరుగుతున్నట్లు వైద్యాధికారులు సమాధానం ఇచ్చారు. ఆన్ లైన్ ఓపి నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. డయాలసిస్ విభాగం ద్వారా ప్రతి రోజు 20 మందికి డయాలసిస్ చేపడుతున్నట్లు, ఏరియా ఆసుపత్రి పరిధిలో 41 మంది రోగులు డయాలసిస్ కొరకు నమోదైనట్లు, వీరే రిపీటెడ్ గా వస్తున్నట్లు తెలిపారు. వ్యాధి వచ్చాక కాక, రాకుండా నియంత్రణ చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఆహారం, జీవన శైలి పై చైతన్యం తేవాలని కలెక్టర్ అన్నారు. పెయిన్ కిల్లర్ల వాడకం తగ్గించాలని, మెడికల్ షాపులు పెయిన్ కిల్లర్ల అమ్మకంపై నియంత్రణ చేయాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్, రూ. 34 కోట్లతో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి నూతన భవనాన్ని క్షుణంగా పరిశీలించారు. కొత్త భవనంతో ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, చిన్న చిన్న పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. రూ. 25 కోట్లతో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాల నూతన భవన పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సత్తుపల్లి పట్టణంలోని కాకలపల్లి రోడ్ లో ఉన్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని కలెక్టరు అనుదీప్ దురిశెట్టి పరిశీలించి రైతులకు అన్ని రకాలుగా విత్తనాలు ఎరువులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను దుకాణం డీలర్లను కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట డిసిహెచ్ఎ డా. రాజశేఖర్, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు డాక్టర్ సురేష్, డాక్టర్ వసుమతి దేవి, డాక్టర్ సాత్విక్ డాక్టర్ ప్రేమలత డాక్టర్ ఆకాష్ డాక్టర్ సాంబశివరావు పట్టణ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు వల్లగుండ్ల నరసింహారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుశీల రాణి, పింగళి శామ్యూల్ అధికారులు, తదితరులు హాజరయ్యారు. ఉన్నారు.





# క్లినికల్ శిక్షణ కోసం జూలై 11లోగా దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు**

**ఖమ్మం, జూన్ 28, ప్రభాత వార్త :**

ఇంటర్మీడియట్ ఎం.పీ.హెచ్.డబ్ల్యూ. (ఫిమేల్ ) ఒకేషనల్ కోర్సుల్లో మార్చి 2020 నుండి ఉత్తీర్ణులైన వారికి ఖమ్మం జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు తిరుమలాయపాలెం, సత్తుపల్లి, మధిర నందు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణ అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు ఆసుపత్రి పేరునా డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవి బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల వారు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూలై 11 లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.






## ఘనంగా పివి నరసింహారావు జయంతి వేడుకలు


**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

మాజి ప్రధాని, భారతరత్న బహు భాషాకోవిదుడు,భారతదేశ సంస్కరణల పితామహుడు స్వర్గీయ పి వి నరసింహారావు 104 వ జయంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాడ దుర్గ ప్రసాద్ తో పాటు పలువురు నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు .ఈ సందర్భంగా దుర్గాప్రసాద్. ఈ సందర్భంగా మాట్లాడుతూ పి వి నరసింహారావు ఒక న్యాయవాది,1957 లో శాసనసభ్యుడిగా రాజకీయ జీవితం ఆరంభించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా, భారతదేశానికి తొమ్మిదవ ప్రధాన మంత్రిగా 1991 నుండి 1996 వరకు పనిచేసినారని, అన్నారు .బహుభాషావేత్త అని, ప్రధాని పదవిని అధిష్టించిన మొదటి దక్షిణాది రాష్ట్రాల వ్యక్తి అన్నారు. అంతేగాక మన తెలంగాణకు చెందిన తెలుగు వారిగా ఖ్యాతి గడించారని, భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మమైన సంస్కరణలకు బీజంవేసి,కుటుంబధ్ద వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకొన్న మేధావి అని, అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్త సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, రాష్ట్ర యువజన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, దుద్దుకూరి వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, మూడుముంతల గంగరాజు యాదవ్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు రజి భాయ్, అల్లే సాయికిరణ్, నూకారపు వెంకటేశ్వరరావు, యూసఫ్, జాకీర్ హుస్సేన్, లింగాల రవికుమార్, బోడా శ్రావణ్, మహమూద్, గద్దం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, నాయకులు పాల్గొన్నారు.



## నేడు సినీ సంగీత విభావరి

**ఖమ్మం కల్చరల్ జూన్ 28 ప్రభాతవార్త:**



స్వర సుధా మ్యూజిక్ యూనిట్ ఖమ్మం వారి 33వ వార్షికోత్సవ సంద ర్భంగా ఆదివారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం నందు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవనీయులు తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీ వై హనుమంతరావు తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు ఈ కార్యక్రమానికి సృజనహిత డాక్టర్ వనం కృష్ణవేణి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా కే మాధవరావు ఉపాధ్యక్షులుగా వి.వి రెడ్డి కోశాధికారి పి.జె వినయ్ కుమార్ వేదిక పర్యవేక్షకులు పిన్నెల్లి యాదగిరి తదితరులు కార్యక్రమంలో పాల్గొంటారు ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

## - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**పినపాక ప్రభాతవార్త, జూన్ 28:**

నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా 65 లక్షల రూపాయల అంచనా వ్యాయంతో మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను అయన ప్రారంభించారు. మండల పరిధిలోని చెగర్షల పంచాయతీ చెగర్షల గ్రామం,టి కొత్తగూడెం గ్రామంలో,దుగినేపల్లి గ్రామంలో,కిష్టాపురం గ్రామంలో,సామర్లకోట గ్రామంలో, అమరారం గ్రామంలో 65 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లకు అయన కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. అదేవిధంగా పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల శంకుస్థాపనలో పాల్గొని భూమి పూజ నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి అందించే 3,500 ఇందిరమ్మ ఇల్లులే కాకుండా గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి చొరవతో మరో 1,000 ఇల్లు అదనంగా మంజూరు చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులు సకాలంలో ఇల్లు నిర్మించుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం శ్రీ నాగులమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా ఆయా గ్రామాలలో ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశాలు జరిపి గ్రామస్తుల సమస్యలు తెలుసుకొని తక్షణమే సమస్యల పరిష్కారానికై అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సునీల్ శర్మ,ఏడిఓ తాతారావు,ఏఈఓ నాగేశ్వరరావు,ఎంపీవో వెంకటేశ్వరరావు,విద్యుత్ ఏఈ వేణుగోపాల్ ఆర్అ రమేష్,ఏ ఓ వెంకటేశ్వర్లు,మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా పీవీ నరసిహారావు జయంతి వేడుకలు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 28 :**

మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పీవీ నరసిహారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు శనివారం నిర్వహించిన పీవీ నరసిహారావు జయంతి సందర్భంగా వేడుకల్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. భారతదేశ ప్రధానిగా చేసిన సేవలను కొనియాడారు. గొప్ప ఆర్థిక సంస్కరణవేత్తగా, తొలి తెలుగు ప్రధానిగా, దేశప్రధాని పదవికి వన్నె తెచ్చిన తెలంగాణ ముద్దుబిడ్డ, బహుభాషావేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ.నరసింహారావు అన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివసైదులు, మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య, సామా శ్రీనివాసరెడ్డి, గణేష్‌రెడ్డి, గాండ్ల సురేష్, మండల ముఖ్యనాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విత్తనాల పంపిణీ



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 28 :**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు జాతీయ ఆహారభద్రత పథకంలో భాగంగా రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ తాతారావు, ఏవో రాహుల్‌రెడ్డి, ఏఈవో లక్ష్మణ్‌రావు, రైతులు దొడ్డపనేని నరసింహారావు, కోండ్రు కాసులమ్మ, కుర్సం భవానీ, కనితి చుక్కమ్మ, ధనమ్మ, కూచిపూడి బాబు, సామా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## - మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఇఫ్టూ నాయకుల వినతి

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 28 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కార్మిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంగోత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## - కమ్యూనిటీహాలుకు మరమ్మత్తులు చేయాలి

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని బాపనకుంట గ్రామంలో కమ్యూనిహాలు మరమ్మత్తులకు సీఎస్ఆర్ నిధులు మంజూరుచేయాలని కోరుతూ ఏరియా ప్రాతినిధ్య సంఘం నాయకులు వి.కృష్ణంరాజు, సింగరేణి సేవాసమితి సభ్యులు ఎస్డీ.నాసర్‌పాషాలు శనివారం ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామారావు, ఎట్టి.భద్రమ్మ, భవానీ, కోటమ్మ, ఈశ్వరమ్మ, సీతమ్మ, సుభద్ర, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



# వలస గ్రామంలో హెల్త్‌క్యాంప్

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 28 :**



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామం బుడుగులలో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. అనంతరం సీజనల్‌వ్యాదులపట్ల అవగాహన కల్పించారు. తొలుత గ్రామంలో దోమలమందు స్ప్రే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిషాంత్‌రావు, రాంప్రసాద్, కృష్ణ, సుజాత, కౌసల్య, ప్రియాభారతి, రవి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 28 :**

మణుగూరు మండల పరిధిలో పలు అంతర్గత సీసీరోడ్లను, డ్రైన్లను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రూ. 66లక్షల అంచనా వ్యయంతో మండల పరిధిలోని తోగ్గూడెం, ముత్యాలమ్మనగర్, లంకమల్లారం, కట్టుమల్లారం గ్రామపంచాయతీల్లో సుమారు రూ.66లక్షల వ్యయంతో నిర్మించిన సీసీరోడ్లు, ఎంపీపీఎస్ స్కూల్ ప్రహరీ గోడ, డ్రైన్లను ఎమ్మెల్యే పాయం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, తరుణ్‌రెడ్డి, సతీష్, కూచిపూడి బాబు, సామా శ్రీనివాసరెడ్డి, గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మీకు సహాయసహకారాలు అందజేస్తాం

## - మణుగూరు సీఐ పాటి నాగబాబు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 28 :**



మీకు సహాయసహకారాలు అందజేస్తామని, ఎటువంటి సమాచారం ఉన్నా పోలీసువారికి తెలియజేయాలని మణుగూరు సీఐ పాటి నాగబాబు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం రేగులగండి గ్రామంలో నిర్వహించిన కార్డెన్‌సెర్చ్‌లో పాల్గొని మాట్లాడారు. సంఘవిద్రోహశక్తులకు ఎవరూ సహకరించవద్దని, ఎటువంటి వస్తువులు ఇవ్వవద్దన్నారు. ఎవరు కూడా భయభ్రాంతులకు గురికావద్దని, ఎలాంటి సమాచారం ఉన్నా, కొత్తవ్యక్తులు గ్రామాల్లోకి వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి హెల్త్‌క్యాంప్

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 28 :**




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సేవాసమితి, వైద్య ఆరోగ్యవిభాగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పునరావాస గ్రామం కొత్తకొమ్ముగూడెంలో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంప్‌లో డాక్టర్ శేషగిరిరావు గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం సీజనల్‌వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రూప, సౌజన్య, సేవాసమితి కోఆర్డినేటర్ మారేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణస్వీకార మహోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 28 :**

లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు నూతన కార్యవర్గం 31వ ప్రమాణ స్వీకారోత్స వ కార్యక్రమాన్ని పట్టణంలోని డీవీఫంక్షన్‌హాలులో చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారిసెట్టి హరిబాబు అధ్యక్షతన శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా డాక్టర్ షేక్ మీరాహుస్సేన్, సెక్రెటరీగా ఎం.శ్రీనివాసరావు, ట్రెజరర్‌గా అడబాల నాగేశ్వరరావులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కాపా మురళీకృష్ణ, దారా కృష్ణారావు, సూర్యనారాయణ, గాజుల రమేష్‌కుమార్, భూక్యా ప్రసాద్, గాజుల పూర్ణచందర్‌రావు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, ముత్తం శెట్టి నాగేశ్వరరావు, డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ శేఖర్, భాగం రమేష్, చింతపల్లి రాంబాబు, ఆదిత్యన్, బేతంచర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విధులపట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

**-పశువైద్య సిబ్బందితో జేడీ పురంధర్**

**కూసుమంచి, జూన్ 28 (ప్రభాతవార్త) :**



పశువైద్య సిబ్బంది విధుల పట్ల అలసత్వం వహించవద్దు అని పశుసంవర్ధక శాఖ జేడీ బోడేపూడి పురంధర్ అన్నారు. శనివారం కూసుమంచి మండలంలోని కూసుమంచి పశువైద్య కేంద్రం పరిధి సబ్ సెంటర్ల పరిధి సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో వార్త దినపత్రికలో వచ్చిన వార్త కథనంపై ఆయన సమగ్ర విచారణ కోసం సిబ్బదితో సమావేశం అయినట్లు సమాచారం. సిబ్బంది విధులపట్ల అలసత్వం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తానని హెచ్చరించారు. విధి నిర్వహణలో అంకితభావంతో ఉండాలని, ఎక్కడా రైతులు, మూగజీవాలు ఇబ్బంది పడకుండా ఉండాలని అన్నారు. ఉదయం 9గంటలనుంచి సాయంత్రం 4 గంటల వరకు సిబ్బంది తమ కేంద్రాలని వీడి పోవద్దని, అలా ఎవరైనా వెళితే తక్షణ చర్యలు ఉంటాయని జేడీ హెచ్చరించారు. ఇకనుంచి ఆకస్మిక తనిఖీలు ఉంటాయని జాగ్రత్తగా విధులు నిర్వహించాలని మందలించారు. ఈ సమావేశంలో కూసుమంచి వైద్యాధికారి నీలకాంత్, సబ్ సెంటర్ల సిబ్బంది శ్రీనివాసరావు, ఎండీ పాషా, స్వరూప, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# వైరా అభివృద్ధి పై కలెక్టర్ తో వైరా ఎమ్మెల్యే సమీక్ష

**ఖమ్మం జూన్28, ప్రభాత వార్త:**

ఖమ్మం కలెక్టరేట్ లో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాసు నాయక్ శనివారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పలు ప్రతిపాదనలు అందించారు.



# ప్రతి గ్రామంలో సిపిఎం జెండా ఎగరాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలంలో దుమ్ముగూడెం గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి ఫంక్షన్ హాల్ లో సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా శనివారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు రెండవ రోజు క్లాస్ సిపిఎం పార్టీ నిర్మాణం పని పద్ధతులు బోధించారు. సిపిఎం పార్టీ అంటే పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండదండని దుమ్ముగూడెం మండలంలో రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీలో పోటీ చేసి సిపిఎం పార్టీ సత్తా చాటాలని ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో సిపిఎం జండా ఎగరాలని ఆ ప్రాంతంలో స్థానిక సమస్యలపై నిరంతరం అధ్యయనం చేసి ప్రతి కార్యకర్త సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఆందోళన పోరాటాలు పాల్గొనాలని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య నిర్వహించగా.. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ ఎలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భద్రాచలం టౌన్ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ ,మర్మం చంద్రయ్య ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎలమంచి శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ ,కొమరం చంటి, మర్మం సమ్మక్క ,కాక కృష్ణ సోడే రాంబాబు మాజీ వైస్ ఎంపీపీ సోయం నాగమణి, చుక్క గణేష్ రెడ్డి,మాజీ సర్పంచులు మడే రాజేష్ ,పూనం కనకదుర్గ, తెల్లం ధర్మయ్య పాండ్రు అచ్చిరాజు, భైరెడ్డి సతీష్ ,బిల్లా ముత్యాలరావు, అపక రంగయ్య ,అహ్మద్ హుస్సేన్, కారం బజార్ ,వరస చిన్నారావు ,ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డిఎం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం డిపో పరిధిలో వివిధ రూట్లలో గల సమస్యలను సూచనలను తెలియజేయుటకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆదివారం ఉదయం 11 నుండి 12 గంటల వరకు ప్రయాణికులు, ప్రజలు తమ సమస్యలను సూచనలను 9959225960కు ఫోన్ చేసి తెలపాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ

**చర్ల, ప్రభాతవార్త :**



చర్ల మండలంలోని ఎంపీయూపీఎస్ లింగాపురం పాఠశాలలో ఉచిత నోట్ బుక్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరుచూరి మనోహర ప్రసాద్ మాట్లాడుతూ ... ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య అందుతుందనీ, అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఉపదేశించారు. గతంలో కూడా రూ.40 వేల విలువ చేసే బెంచీలు, నోట్ బుక్ లు పాఠశాలకు వితరణ చేశారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ... పిల్లలు ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి చేరాలని అభిలాషించారు. మీకోసం మేమున్నాం సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో ఉన్నతమైన విద్యను అందిస్తున్నారని, మౌలిక సదుపాయాల లేమిని ఇటువంటి దాతలు ముందుకు వచ్చి తీరిస్తే పిల్లల భవిష్యత్తు బంగారమవుతుందని, ప్రతీ ఒక్కరూ కూడా ఇదే మార్గదర్శకంగా తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు రాజు , సీనియర్ ఉపాధ్యాయులు జవ్వాది నరేంద్రబాబు ,ఉపాధ్యాయులు నరేష్, ప్రత్యూష, గ్రామ పెద్దలు బండారి రామకృష్ణ ,మేడివర్ల సూర్యరాజు ,నీలి ప్రకాష్,తడికల నరేష్ ,మనోహర్ గారు, మేడబత్తిని వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని పివి నరసింహారావు 104వ జయంతి

**సారపాక, జూన్ 29, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలో మాజీ ప్రధాని పివి నరసింహారావు 104వ జయంతి సందర్భంగా పినపాక నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవరావు, మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్రెడ్డి, కాంగ్రెస్ నాయకులు షేక్ ఖాజామియా, సిలివేరు శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాములపర్తి వెంకట నరసింహారావు భారతదేశానికి తొమ్మిదవ ప్రధానిగా 1991 నుండి 1996 వరకు కష్టకాలంలో వున్న దేశాన్ని సమర్థంగా నడిపి, నూతన పారిశ్రామిక విధానం తీర్మానం, ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశాభివృద్ధిలో చెరగని ముద్ర వేసిన భారతరత్న, మన తెలంగాణ బిడ్డ, రచయిత, న్యాయవాది, బహుభాషా కోవిదుడన్నారు.

# శోభాయమానంగా సీతారాముల కళ్యాణం

**-శాస్త్రోక్తంగా రామయ్య పట్టాభిషేకం**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల





నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన ప్రధానార్చకుడు కోటిరామస్వరూప్ ఆచార్యులు, అర్చకుడు అమరవాది మధుసూదనాచార్యులు ... శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. అనంతరం రామయ్యకు పట్టాభిషేక మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. రారాజుగా కళ్యాణరామయ్య భక్తులకు దర్శనమిచ్చారు. ఈ క్రతువులు జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛారణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలి - ఎమ్మెల్యే వేముల



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 28*

స్వయం ఉపాధితో ముందుకు సాగడానికి ముఖ్యమైన విషయం ప్రజలకు, వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించడమేనని దానిని పాటించిన వారే అభివృద్ధి పథంలో ముందుకు సాగగలరని అన్నారు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం. నార్కట్‌పల్లి బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దేవి ప్రసాద్ ఉడిపి వెజ్ హోటల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. హోటల్ నిర్వాహకులు జిన్నయ్య శెట్టికి శుభాకాంక్షలు తెలుపుతూ వినియో ా దారులకు చక్కని రుచికరమైన, పరి శుభ్రమయిన వంటలను చేసి వారికి అందించాలని అన్నారు. కార్యక్రమంలో పసునూరి దయాకర్,పాల్వాయి ప్రసాద్, నార్కట్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య,మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు బండ సాగర్ రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, మాజీ ఎంపిటిసి రాధారపు భిక్షపతి, విజయలక్ష్మి, నార్కట్పల్లి మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి యాదవ్, నార్కట్పల్లి పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ గౌడ్, నార్కట్పల్లి మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, నాయకులు సట్టు సత్తయ్య,ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎస్‌కె.సమ్మద్, అజీజ్, బోడ శంకర్, సిద్ధగోని స్వామి గౌడ్, సర్వర్, సంపత్, నార్కట్పల్లి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో దేశంలో హింస పెరుగుతుంది

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 28*

మోడీ దేశ పరిపాలనలో మహిళలు, విద్యార్థుల పై దాడులు, దౌర్జన్యాలు, హత్యలతో పాటు,మతోన్మాదం హింస రోజు రోజుకు పెరుగుతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ ఆవేదన వ్యక్తం చేశారు .నార్కెట్ పల్లి మండల కేంద్రంలో శనివారం నాడు జరిగే సిపిఎం నకరేకల్ నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో అవినీతి, ఉగ్రవాదం, నిరుద్యోగం, నిర్మూలిస్తామని చెప్పినటువంటి బిజెపి ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచిందని అన్నారు .ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేటుపరం చేస్తూ, ఉన్న ఉద్యోగాలను తగ్గిస్తుందని, సామ్రాజ్యవాదులకు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్నదని విమర్శించారు .జూలై 9న దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు రాజకీయాలకతీతంగా జరిపే సార్వత్రిక సమ్మెకు సిపిఎం సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తుందని అన్నారు.అనంతరం ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, విజ్ఞాన అధ్యక్షులు తాటి రమేష్ లు క్లాసులు బోధించారు. క్లాసుల ప్రిన్సిపాల్ గా పెంజర్ల సైదులు వ్యహరించగా,



ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, బొంతల చంద్రారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, బొజ్జ చిన్న వెంకులు, ఎస్సా ర్ వెంకటేశ్వర్లు,అవిశెట్టి శంకరయ్య, మల్ల మహేష్,చింతపల్లి బయ్యన్న,రాచకొండ వెంకటేశ్వర్లు,జిట్ట సరోజ, మండల పార్టీ కార్యదర్శిలు చెరుకు పెద్దులు, లూర్థు మారయ్య,చలకాని మల్లయ్య,దండు రవి, కుమ్మరి శంకర్, కల్లూరి కంట్ల మహేశ్వర్, సోమనబోయిన సైదులు, బుల్లెదు సైదులు,దండు నాగరాజు, ఆమనగంటి ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బాలుర సంక్షేమ వసతి గృహంలలో వైద్య శిబిరం


*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల బాలుర సంక్షేమ వసతి గృహం లలో డాక్టర్ చందన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 18 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వసతి గృహం లలోని బాలురకు డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య, మెదడువాపు, టైఫాయిడ్, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను చేతుల పరిశుభ్రత గురించి హ్యాండ్ వాష్ చేసే పద్ధతులు గురించి వివరించారు. బయటి తిను బండారాల జోలికి వెళ్ళవద్దని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్ రత్నకుమారి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రవీణ్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం సాజిదా పర్వీన్, ఆశా కార్యకర్త లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## పివీ సేవలు చరిత్రపుటల్లో చిరస్మరణీయం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త,** స్వర్గీయ మాజీ ప్రధాని పివి నరసింహారావు సేవలు చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని చొప్పదండి ఈ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు భారత దేశ ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలను ఆయన అందించాలని అన్నారు దేశాన్ని ఆర్థిక అభివృద్ధి పథంలో నడిపించారని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్పా శ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నాయకులు పెరుమండ్ల గంగయ్య గౌడ్ కొట్టే అశోక్ మునిగాల చందు మునిగాల సుధాకర్ గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్ ముద్దొస్తాని రంగన్న రాపల్లి ఐలయ్య గుర్రం రమేష్ గౌడ్ పెద్ది శంకర్ నల్లల అఖిల్ మహమ్మద్ జహంగీర్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఛానల్ పై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా శివారెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** ఛానల్ కార్యాలయం పై దాడి చేసిన దుండగులను ప్రభుత్వం కఠినంగా శిక్షి ంచాలని జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల శివారెడ్డి అన్నారు ఈ మేరకు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రజాస్వామ్యంలో పత్రికలకు ఎలక్ట్రానిక్ మీడియాకు స్వేచ్ఛ ఉంటుందని అస్వేచ్ఛను హరిస్తేతప్పకుండా ప్రభుత్వం శిక్షి ంచాలని డిమాండ్ చేశారు బెదిరింపులు దాడులతో మీడియాను కట్టడి చేయలేరని అన్నారు ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఆయన సంఘీభావం తెలిపారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రతి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు యువత పాల్గొన్నారు




## జిల్లా స్థాయి పోటీల్లో మండల విద్యార్థి ప్రతిభ

- రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

*దమ్మపేట, జూన్ 28 ప్రభాతవార్త:*



క్రీడా పాఠశాలల ఎంపికలో భాగంగా జిల్లాస్థాయిలో జరిగిన క్రీడల్లో దమ్మపేట మండల విద్యార్థి ప్రతిభకనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. దమ్మపేటకు చెందిన ఆళ్ళ నాగేం ద్రసుజాత దంపతుల కుమారుడు అయిన ఆళ్ల లోకేష్ రంగవారిగూడెం ఎంపిపియుఎస్ పాఠశాలలో 3వ తరగతి చదివాడు. 26న జిల్లా స్థాయిలో జరిగిన క్రీడా పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడల్లో అవకాశం సాధించాడు. రాష్ట్రస్థాయిలో జరిగే ఈ క్రీడా పోటీల్లో విజయం సాధిస్తే తెలంగాణ ప్రభుత్వ క్రీడ పాఠశాలలో 4వ తరగతికి ప్రవేశం లభిస్తుందని ఆ పాఠశాలల్లో విద్యతోపాటు అనేక రకాల క్రీడలు, అదేవిధంగా జాతీయస్థాయిలో సత్తా చాటే విధంగా శిక్షణ అందించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారిని కె లక్ష్మి పేర్కొన్నారు. దమ్మపేట మండలం నుంచి అత్యంత చిన్న వయసులో క్రీడల్లో రాణిస్తున్న ఆళ్ల లోకేష్ ఎంఇఓతో పాటు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పలువురు అభినందించారు.

## ప్రభుత్వ విధానాలతో కట్టు బానిసత్వంలో కార్మికులు

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్
- దేశవ్యాప్త సమ్మె కరపత్రాలతో ప్రచారం

*అశ్వారావుపేట రూరల్, జూన్ 28 ప్రభాతవార్త:*

లేబర్ కోడులు రాకముందే దేశ వ్యాప్తంగా ను కార్మిక వర్గంపై దాడి తీవ్రమైందని, తెలంగాణలో కూడా 10 గంటల పని విధానానికి ఆమోదం తెలుపుతూ తెలంగాణ క్యాబినెట్ నిర్ణయించిందని అవి అమల్లోకి వస్తే కార్మికులు కట్టు బానిసత్వంలోకి నెట్టు వేయబడతారని సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. శనివారం జ్యులై 9న దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె విజయవంతానికై మున్సిపాలిటీ, దుకాణ సముదాయాలలో సమ్మె నోటీసులు ఇస్తూ కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద సమ్మె నోటీసు మున్సిపల్ కమిషనర్ బి నాగరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ ప్రభుత్వాలు అంటే సంపన్నులు పెట్టుబడుదారులు కోసమే అనే విధంగా ప్రభుత్వ పాలన నిరూపించు కుంటుందని, కార్మికులను ప్రజలను పట్టించుకోవడంలేదని అన్నారు. ఆధునిక టెక్నాలజీ సాంకేతిక నైపుణ్యం మానవ పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో పని గంటలు తగ్గించాల్సింది పోయి లేబర్ కోడ్ల పేరుతో 12 గంటల పెంచటం అన్యాయమని అన్నారు. కోడ్ ల పేరుతో కార్మిక సంఘాలు రిజిస్ట్రేషన్ కఠిన తరం చేయటం కార్మిక సంఘాలను రద్దు చేయడం దారుణమని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను పునరుద్ధరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కేసు పాక నరసింహారావు, మండల నాయకులు ఏసు, నాగేంద్ర, శ్రీకాంత్, బుజ్జమ్మ, రాణి, భూషణం తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తిగత పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

### - మండల వైద్యాధికారి



**కారేపల్లి జూన్ 28 ప్రభాతవార్త:**

విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకోవాలని మండల వైద్యాధికారి సురేష్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గల కస్తూరిబావిద్యాలయందు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ ఆదేశాల మేరకు శనివారం విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి మాట్లాడుతూవైరస్లు శరీరంలోకి వివిధమార్గాల్లో ప్రవేశించి వ్యాధులను తెచ్చిపెడతాయి. అన్నారు. అటు శరీరంతో పాటు బట్టలను శుభ్రం చేసుకోవడం చాలా ముఖ్యమని క్రిములు త్వరగా బట్టల మీద నుంచి శరీరంలోకి ప్రవేశిస్తాయి. అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని ఇక అదే సమయంలో, మీ పరిసరాలు శుభ్రంగా ఉంటే, అనారోగ్యం వచ్చే అవకాశాలు ఉండవని తెలిపారు.మంచి ఆరోగ్యానికి చేతుల పరిశుభ్రత చాలా అవసరం. తరచుగా వ్యాధులు అపరిశుభ్రమైన చేతుల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తాయన్నారు. భోజనానికి ముందు, తర్వాత చేతులు శుభ్రపరచుకోవాలని టాయిలెట్కు వెళ్లినప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అన్నారు.దంతక్షయం, నోటిలో మురికి వాసన రాకుండా ఉండాలంటే క్రమం తప్పకుండా దంత పరిశుభ్రత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిని ఝాన్సీ సౌజన్య ఉపాధ్యాయులు ఏం స్వాతి విజయ మమత ఏఎన్ఎం సులోచన సరస్వతి ఏ చందన వర్కర్లు దేవి కర్ణ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## నాకు న్యాయం చేయండి

### - బాధితురాలు ఆవేదన



**కారేపల్లి జూన్ 28 ప్రభాతవార్త :**

మాదారం గ్రామానికి చెందిన ఏనుగు విష్ణు నారాయణ అలియాస్ శివయ్య నన్ను ప్రేమించి పెళ్లి చేసుకుని కుమారుడు పుట్టిన తర్వాత వేధింపులకు గురి చేసాడని ఈ విషయమై కోర్టులో కేసు తనకు అనుకూలంగా తీర్పు వచ్చిన ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తనకు తన కుమారుడికి న్యాయం చేయాలని బాధితురాలు శైలజ ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన కారేపల్లి లో శనివారం విలేకరులతో మాట్లాడుతూ మాదారం గ్రామానికి చెందిన శైలజ అనే నేను 16 సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన ఏనుగు విష్ణు నారాయణ అలియాస్ శివయ్యను ప్రేమించి కొత్తగూడెంలో వివాహం చేసుకున్నట్లు తెలిపారు. మాకు 16 సంవత్సరాల కుమారుడు ఉన్నాడని ప్రస్తుతం ఏడవ తరగతి చదువుతున్నట్లు తెలిపారు. తన భర్త శివయ్య తనపై అనుమానాన్ని పెంచుకొని కుమారుడు విషయంలో గొడవలు జరిగిననే క్రమంలో కోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. కోర్టు ఆదేశాల మేరకు డిఎన్ఏ టెస్ట్ నిర్వహించి ఇరువురి కుమారుడని తేల్చినట్టు తెలిపారు. శివయ్య పేరు మీద ఉన్న భూమి మనవర్తి కింద కుటుంబ పోషణ కోసం ఇవ్వాలని కోరుతున్నట్టు తెలిపారు. అయితే తన భర్త శివయ్య మాదారం గ్రామానికి చెందిన ఏనుగు స్వాతితో సహజీవనం కొనసాగిస్తున్నట్లు చెప్పారు. తన పేరు మీద ఉన్న భూమిని విక్రయించేందుకు సంసిద్ధం కాగా ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. తన కుటుంబ పోషణ నిమిత్తం రెండు ఎకరాల భూమిని కుటుంబ పోషణకు వర్తించే విధంగా న్యాయం చేయాలని మండల అధికారులు ఎమ్మార్వో కారేపల్లి ఎస్సైలను కోరుతున్నారు. ఈ విషయమై కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

## కామేపల్లి క్రాస్ రోడ్‌లో భారీ వృక్షం నరికివేత

### - బాధ్యులపై చర్యలు తీసుకోవాలి





**కామేపల్లి, జూన్ 28 ప్రభాతవార్త:**

కామేపల్లి క్రాస్ రోడ్డు సమీపంలో ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారి పక్కన ఉన్న భారీ వృక్షాన్ని నెమలిపురి గ్రా మానికి చెందిన ఓ వ్యక్తి కూలీలను పెట్టి నరికివేతకు పాల్పడ్డాడు.భారీ వృక్షాల నరికివేతకు పాల్పడిన వ్యక్తు లపై కఠిన చర్యలు తీసుకోవాల ని మండల ప్రజలు శనివారం కోరారు.ఈ విషయంపై సింగరే ణి ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస రెడ్డి,ఆర్ అండ్ బి ఏ ఈ పవన్ ను ప్రభాతవార్త వివరణ కోరగా విచారణ చేపట్టి చర్యలు తీసు కుంటామని తెలిపారు.ఎవరై నా రహదారులకు ఇరువైపుల వృక్షాల నరికివేతకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామ ని వారు హెచ్చరించారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్నారు.పచ్చదనాన్ని పెంపొందించడం సామాజిక బాధ్యత అన్నారు.పచ్చని చెట్లను నరికి వేయడం భావ్యం కాదని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ను కలిసిన పాల్వంచ బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**పాల్వంచ టౌన్, జూన్ 28 – ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ శనివారం రాత్రి పాల్వంచలో జరిగిన స్వేరోస్ సమావేశానికి హాజరై అనంతరం పాల్వంచ పాత మున్సిపల్ కార్యాలయం రోడ్ లోని పూర్ణ హోటల్ కు విచ్చేసిన సందర్భంలో పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు కాలేరు సింధు తపస్వి తదితరులు మర్యాద పూర్వకముగా కలిశారు.ఈ సందర్భంగా ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గారు బిఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపుకి 24 గంటలు పని చేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలలలోనే ప్రజలలో విశ్వాసం కోల్పోయిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందుతారని, అలాగే వచ్చే సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలిచి తిరిగి అధికారంలోకి వస్తుందని, రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చినటువంటి 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేసే వరకు వారిని నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ళ



కిరణ్, కొత్తచెరువు హర్షవర్ధన్, మంగళగిరి పూర్ణ, తోట లోహిత్ సాయి, కాలేరు అఖిల్ మహర్షి, కూరెల్లి మురళీమోహన్, మహమ్మద్ హసీబ్ తదితరులు పాల్గొన్నారు.






### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## వైరా మున్సిపాలిటీలో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు

### - పర్యవేక్షిస్తున్న మున్సిపాల్ కమీషనర్

**వైరా, జూన్28, ప్రభాతవార్త:**



వైరా మున్సిపాలిటీ పారిశుద్ధ్య పర్యవేక్షణ పనులు ప్రతిరోజు వార్డుల వారీగా కొనసాగుతున్నాయి. శనివారం పారిశుద్ధ్య పనులను మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు పరిశీలించారు. మున్సిపాలిటీ 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఒకటో వార్డు బిసి కాలనీ, 14వ వార్డు ఎస్సీ కాలనీలో వాటర్ ట్యాంకులను శుభ్రపరచడంతో పాటు డ్రైనేజీల్లో పూడిక తీసి దోమలు వృద్ధి చెందకుండా లార్వాను స్ప్రే చేశారు. అదేవిధంగా జేసిబిలు సాయంతో పెద్ద పెద్ద ముళ్లపొదలను తొలగించారు. ఈ సందర్భంగా కమీషనర్ చింతా వేణు మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వంద రోజుల పనిలో భాగంగా పారిశుద్ధ్య పనులు కొనసాగుతున్నాయని వార్డులు శుభ్రం చేయడం జరుగుతుందని ప్రజలు కూడా వార్డులను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పలువురు మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మార్పు ఆధ్వర్యంలో శాంతినిలయంకు రూ.10వేలు ఆర్థిక సహాయం

**వైరా, జూన్28, ప్రభాతవార్త:**

మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బోనకల్‌లోని మానసిక దివ్యాంగుల శరణాలయం శాంతి నిలయంకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం తల్లాడ మండలం రామానుజారం గ్రామానికి చెందిన పసుపులేటి హరిబాబు శాంతి నిలయం సందర్శించి దివ్యాంగుల అవసరముల నిమిత్తం రూ.10వేలు అందించారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ మానవతా దృక్పథంతో స్వచ్ఛందంగా వచ్చి మానసిక వికలాంగుల పిల్లలకు సహాయం చేసిన పసుపులేటి హరిబాబు ప్రత్యేకంగా అభినందించారు. ధాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి శాంతి నిలయం దివ్యాంగ చిన్నారులకు చేయూత అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ బిజిలీ, శ్యామల, రోసాలియా తదితరులు పాల్గొన్నారు.

## సీఎంవోను కలిసిన మోదుగు జోగారావు

**రుద్రంపూర్, జూన్ 28 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని, మెయిన్ హాస్పిటల్ లో బాధ్యతలు చేపట్టి విధులు నిర్వహిస్తున్న సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్‌ను మాదిగ జే.ఏ. సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు శనివారం మర్యాద పూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే, శాలువాతో ఘనంగా సన్మానించారు. నల్ల బంగారం వెలుగు సూర్యులు,తెలంగాణ రాష్ట్రాన్ని వెలుగులతో విరజిల్లింపజేస్తున్న సింగరేణి కార్మికులకు సేవలు చేస్తున్న, సింగరేణి హాస్పిటల్ యాజమాన్యంకు,సింగరేణి హాస్పిటల్ సిబ్బందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపినారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

- ప్రజల కోసం నిరంతరం పనిచేసే పార్టీ సిపిఐ
- సిపిఐ బలోపేతానికి కృషి చేయండి
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు

**ఆదినారాయణ**



*వేంసూర్,జూన్ 28, ప్రభాతవార్త:*

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం అని,ప్రజలు పోరాటానికి సిద్ధంగా ఉండాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎల్లప్పుడూ ప్రజల కోసమే పోరాటం చేస్తుందని,పోరాటాల ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం అవుతాయని తద్వారా పార్టీ బలోపేతాని కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు.ఆదినారాయణ పిలుపునిచ్చారు.వేంసూరు మండలం కందుకూరు లో శనివారం రోజు కోటమర్తి రాములు అధ్యక్షతన జరిగిన కందుకూరు శాఖ జనరల్ బాడీ సమావేశంలో దండు ఆదినారాయణ పాల్గొని మాట్లాడుతూ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ పుట్టి వంద సంవత్సరాలు పూర్తయిందని,రానున్న డిసెంబర్ 2026 తారీఖున 100 సంవత్సరాల కార్యక్రమం ఖమ్మంలో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుందని,దీనికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.అదే విధంగా దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు సామాన్యులు బడుగు బలహీన వర్గాలు బ్రతకటానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడ్డాయని,ధరల మీద ధరలు పెరిగి సామాన్యులు కొనలేని,తినలేని పరిస్థితి ఏర్పడిందని,పేదలకు తిండి పెట్టలేని మోడీ సంపన్నులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్నారని విమర్శించారు.అదేవిధంగా ఉపాధి హామీ పథకాన్ని కూడా తీసేయడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని,పేదల పొట్ట కొడుతున్న మోడీ కి పేదల ఉసురు తగులుతుంది అని ఆయన హెచ్చరించారు.అదేవిధంగా పేదలకు ఇళ్ల స్థలాలు,రేషన్ కార్డులు,పెన్షన్లు ఇతర అనేక సౌకర్యాల కోసం సిపిఐ పోరాటం నిర్వహిస్తుందని,రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం అని,కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సిపిఐ మండల కార్యదర్శి రామలక్ష్మి, సహాయ కార్యదర్శిగా ఎన్నికైన షేక్.రంజాన్ బి,ఏఐవైఎఫ్ డివిజన్ అధ్యక్షులు షేక్.హమీద్, భాస్కర్, కోటమర్తి రాములు, పుష్ప సావిత్రి, సత్యభామ, వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, రమణ, లక్ష్మీ, హుస్సేన్, రహేల్ వెంకటమ్మ, బూసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతి పొందిన రాధాకృష్ణ

*సత్తుపల్లి జూన్ 28 ప్రభాతవార్త:*

సత్తుపల్లి మున్సిపాలిటిలో శానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రాధాకృష్ణ స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కమీషనర్ గా ఇటీవల పదోన్నతి పొందడంతో సత్తుపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయుకులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపాలిటీ కమిషనర్ కే నరసింహ, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, మాజీ మున్సిపల్ వైస్



చైర్పర్సన్ తోట సుజలా రాణి, చల్లగుండ్ల నరసింహారావు, పింగళి శామ్యూల్ ఎండి కమల భాష పట్టణ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకోండి...

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఉచిత ఇసుక, మట్టి అందజేస్తాం...
- సత్తుపల్లి, పెనుబల్లి మండలాల్లో ఇండ్ల నిర్మాణాలను

**పరిశీలించిన కలెక్టర్**



*సత్తుపల్లి జూన్ 28 ప్రభాతవార్త :*

గ్రౌండింగ్ అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సత్తుపల్లి మండలం కొత్తూరు, పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర గ్రామాల్లో శనివారం పర్యటించి, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతి ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. లబ్దిదారులతో సమస్యలు ఉన్నాయా, ఇసుక ఉచితంగా ఇస్తున్నారా, అధికారుల సహకారం గురించి అడిగి తెలుసుకున్నారు, మంజూరు అయినా ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వంద శాతం పూర్తి చేయాలన్నారు. ముగ్గు వేయించి, రికార్డు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సత్తుపల్లి మండలానికి 576 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 467 ఇండ్లు నిర్మాణాలు ప్రారంభం అవగా, పెనుబల్లి మండలంలో 612 మంజూరయిన ఇండ్లలో 541 ఇండ్లు నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మండలానికి ఎంత మేర ఇసుక, మట్టి అవసరమో, ముందుగానే డంప్ చేసుకోవాలని, గృహ నిర్మాణ ఎఇ ద్వారా సంబంధిత తహసీల్దార్ కూపన్లు జారీచేస్తారని, అట్టి కూపన్లతో లబ్ధిదారులు పొందవచ్చని అన్నారు. ప్రతి సోమవారం నిర్మాణాలు పూర్తయిన లబ్ధిదారులకు డబ్బులు వారి ఖాతాల్లో జమ అవుతాయన్నారు. కొత్తూరు గ్రామంలోని రేకుల కాలనీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకొని, ఇందిరమ్మ ఇండ్ల కాలనిగా రూపుదిద్దుకోవాలని కలెక్టర్ అనుదీప్ అన్నారు. నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకొని గృహ ప్రవేశానికి పిలవాలని లబ్ధిదారులతో అన్నారు. ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, ఎంపిడివో లు సిహెచ్ నాగేశ్వరరావు, అన్నపూర్ణ, తహశీల్దార్లు పున్నం సత్యనారాయణ, నారాయణ మూర్తి, హౌజింగ్ ఏఇ లు పవన్ కళ్యాణ్, కమల్ ఏ డి ఏ శ్రీనివాస్ రెడ్డి ఏవో శ్రీనివాసరావు , కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజల రాణి అధికారులు, అనధికారులు హాజరైన వారిలో ఉన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- సమాన పనికి, సమాన వేతనం...
- ఉద్యోగ భద్రత కల్పించాలి

*పెనుబల్లి, జూన్ 28 ప్రభాతవార్త :*



పెనుబల్లి మండల కేంద్రంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో హమాలీ యూనియన్, మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్, వారి యొక్క డిమాండ్స్ తో కూడిన డిమాండ్ నోటీసులను వర్తక వ్యాపార వర్గానికి, సిమెంట్ ఐరన్ హార్డ్వేర్ వారికి, ఎం ఈ ఓ సత్యనారాయణ, సిడిపిఓ నిర్మల జ్యోతి, సూపర్వైజర్ రాజ్యలక్ష్మి కి, వారి సంఘాల నుండి సమ్మె డిమాండ్ నోటీసును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ, జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను, అన్ని రంగాల, అసంఘటిత, ఉద్యోగ కార్మికులు అందరూ భాగస్వాములు అవుతున్నారని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని, కార్మిక హక్కులు హరిస్తున్న చట్టాలనే తక్షణమే రద్దు పరచాలని, ప్రభుత్వ ఉద్యోగులకు పని భద్రత కల్పించాలని, పెట్టుబడుదారులకు, పారిశ్రామవేత్తలకు, బడా కార్పొరేటర్లకు వత్తాసు పలుకుతున్న కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాలను వ్యతిరేకించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు మీదే స్వామి, రాములు, అన్నపురెడ్డి లక్ష్మయ్య,కొప్పుల కృష్ణ, నాగయ్య, మల్లెల వెంకటేశ్వరావు, మధ్యాహ్న భోజన కార్మికురాలు ధనలక్ష్మి, లక్ష్మి, దుర్గా, అంగన్వాడీ యూనియన్ నాయకులు కే సుజాత, పద్మ రాజ్ కుమారి, పద్మ, కళావతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు, సిఐటియు నాయకులు తాండ్ర. రాజేశ్వరరావు,నల్లమల్ల అరుణ ప్రతాప్, చిట్టి మొదల కృష్ణ, గుడిమెట్ల బాబు, తదితరులు ఉన్నారు.




# వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ ప్రారంభం...

*సత్తుపల్లి జూన్ 28 ప్రభాతవార్త :*



సత్తుపల్లి పట్టణం లోని ద్వారకాపురి 7 లైన్ లో ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి శనివారం అన్నప్రసాద కార్యక్రమం శనివారం నుంచి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. తొలి రోజు300 మంది పైగా భక్తులు హాజరై స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించారు. ఈరోజు అన్నప్రసాదం ఏర్పాటు చేసిన దాతలు మందపాటి కేశవరెడ్డి స్వరాజ్యలక్ష్మి నారాయణపురం వాస్తవ్యులు అన్నప్రసాద వితరణకు అవసరమైన 15000 రూ.లు విలువ కలిగిన 150 స్టీలు పళ్ళాలు150 స్టీల్ గ్లాసులు జేవిఆర్ఓసి లో పనిచేస్తున్న శ్రీ గసిగంటి బాలక్రిష్ణ రాధిక దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు రాగాల చంద్రారెడ్డి, ద్రోణంరాజు మల్లికార్జున శర్మ , సోమిశెట్టి శ్రీధర్ అన్నదాన కమిటీ చైర్మన్ శ్రీ గాదె నాగు, ఆలే ట్రస్ట్ చైర్మన్ వందన సత్యనారాయణ, గరిడేపల్లి నాగార్జున వెనిగళ్ళ మహేష్ మరీదు అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వరావు తదితరులు కార్యక్రమం క్రమంలో పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే...

- ఆసుపత్రిలలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయండి...

*సత్తుపల్లి జూన్ 28 ప్రభాతవార్త :*





తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నీ హైదరాబాదులోని స్వగృహంలో,రాష్ట్ర ముఖ్య మంత్రి సలహాదారులు వేమ్ నరేందర్ రెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ శనివారం కలుసుకొని సత్తుపల్లి నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలు పలు సమస్యలు గురించి వారితో చర్చించే వివరించడం జరిగింది. ఎమ్మెల్యే చెప్పిన నియోజకవర్గ సమస్యల్లోని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గురించి విన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే... తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనరసింహని సెక్రటేరియట్ లోని మంత్రి చాంబర్లో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి రాగమయి దయానంద్ కలుసుకొని సత్తుపల్లి నియోజకవర్గం లోని కల్లూరు, పెనుబల్లి నూతన ప్రభుత్వ ఆసుపత్రి లో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. నియోజకవర్గం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి సత్తుపల్లి 100 పడకల నూతన ప్రభుత్వ ఆసుపత్రి గురించి నూతన నర్సింగ్ కాలేజీ గురించి పలు సమస్యలు గురించి వారితో మాట్లాడి వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే తెలిపిన సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యేకి హామీ ఇచ్చారు.

# ఎన్టీఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

**-ప్రతి ఒక్కరూ సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి**
**-ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు**

**నేలకొండపల్లి, జూన్ 28 ప్రభాతవార్త :**

ఎన్టీఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని, ప్రతి ఒక్కరు సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్. సి.సి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం నందు ఎన్టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా నిర్వహించబడుతున్న ఉచిత కంప్యూటర్ శిక్షణలో భాగంగా రెండవ విడత శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు అధ్యక్షతన జరిగిన సభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఫౌండేషన్ వారు గత రెండున్నర సంవత్సరాలకు పైగా స్థానిక సిపిఎం కార్యాలయం నందు సామాజిక సేవా దృక్పథంతో నెల నెల ఉచిత వైద్య శిబిరం పేరుతో వేలాదిమంది నిరుపేదలకు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రముఖ వైద్యులచే వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. పేదలకు వైద్య సేవలు అందించడంతో పాటు మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ, యువతి యువకులకు ఉపాధి ఉద్యోగాల కోసం ఉచిత కంప్యూటర్ శిక్షణ వంటి సేవా కార్యక్రమాలతో ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలుస్తున్నారన్నారు. అనేక వ్యయ ప్రయాసలు కోర్చి ఎన్టీఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు అందిస్తున్న నెల నెల ఉచిత వైద్య శిబిరం, కుట్టు మిషన్ శిక్షణ, ఉచిత కంప్యూటర్ శిక్షణ వంటి సేవ కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని తమ కాళ్ళపై తాము నిలబడి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా తయారు కావాలన్నారు. ఎంజీఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు చేస్తున్న కృషి పట్ల ప్రజల నుండి విశేష స్పందన, ఆదరణ లభిస్తుందని, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ అవసరమైన తోడ్పాటును కూడా అందించాలన్నారు. యువత తల్లిదండ్రులకు భారం కాకుండా, పాశ్చాత్య సంస్కృతి సాంప్రదాయాలలో భాగంగా సమాజంలో నేడు యువత జీవితాలను భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న మద్యం, డ్రగ్స్ మాఫియాకు వ్యతిరేకంగా పోరాడుతూ సమాజ హితం కోసం పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకొని మంచి సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. అనంతరం మూడో విడత ఉచిత కంప్యూటర్ శిక్షణ శిబిరాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లింగా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ కార్యదర్శి కె.వి.రెడ్డి, వైస్ చైర్మన్ రచ్చ నర్సింహారావు, జాయింట్ సెక్రెటరీ చెరువు నరసింహారావు, ఫౌండేషన్ సభ్యులు కొంగర నారాయణరావు, దండ సూర్యనారాయణ, మందడపు శ్రీనివాసరావు, గుత్తా లక్ష్మీ నరసయ్య, భూక్య కృష్ణ, షేక్ జమాల్ బాషా, ప్రభుత్వ జూనియర్ కళాశాల జువాలజీ లెక్చరర్ నాగేశ్వరరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల లైబ్రేరియన్ గోపాలకృష్ణ, మంకెనపల్లి నరసింహారావు, ఏలూరి కోదండరామారావు, షేక్ అబ్దుల్ నబీ, డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# పాలేరు యూటీ పనుల్లో వేగం పెంచాలి

**పనులు పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్ రమేష్,మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి**



**కూసుమంచి, జూన్ 28 (ప్రభాతవార్త) :**

యూటీ నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తిచేసి, రైతులకు సాగునీరందించేందుకు సిద్ధం కావాలని నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్ గుత్తేదారుని, అధికారులను ఆదేశించారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో గత సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదలకు కొట్టుకుపోయిన యూటీ, కాలువ పనులను శనివారం స్పెషల్ ఆఫీసర్ రమేష్, మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరినాట్లు వేసే నాటికి యూటీ పనులు పూర్తికావాలని అన్నారు. రైతులంతా వేయి కండ్లతో ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనులనిర్వహణలో నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడొద్దని గుత్తేదారుని ఆదేశించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, సకాలంలో పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాను సారం పనులు అదనపు యంత్రాలను, కార్మికులను సిద్ధంచేసుకుని పూర్తిచేసి సాగునీరు నిరంతరాయంగా సరఫరా చేసేందుకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపు ఇన్ చార్జ్ భీమిరెడ్డితో పాటు స్థానిక నాయకులు, గుత్తేదారు, నీటిపారుదలశాఖ ఈఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు, డీఈలు, ఏఈలు, లస్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



# టీవీ యాంకర్ స్వేచ్ఛ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.!

**-తిరుమలాయపాలెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ**

**తిరుమలాయపాలెం, జూన్ 28(ప్రభాత వార్త) :**

టీవీ యాంకర్ స్వేచ్ఛ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, స్వేచ్ఛ కూతురు ఉన్నత చదువుల బాధ్యత కూడా ప్రభుత్వమే భరించాలని, తిరుమలాయపాలెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ కోరారు. శుక్రవారం రాత్రి యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య చేసుకోవడంతో తిరుమలాయపాలెం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీను ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ మాట్లాడుతూ, టీవీ యాంకర్ స్వేచ్ఛ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, స్వేచ్ఛ కూతురు ఉన్నత చదువుల బాధ్యత కూడా ప్రభుత్వమే తీసుకోవాలని కోరారు. సమాజ సేవకు అంకితమై అసువులు బాసిన జర్నలిస్టు కుటుంబాలను ప్రభుత్వంతో పాటు ప్రతి ఒక్కరూ ఆదుకోవాలన్నారు. జర్నలిస్టులు నిత్యము ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడానికి ఎన్నో వ్యయ ప్రయాసలకు గురవుతున్నారు. వీరి కుటుంబాలు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజ సేవలో మునిగి, తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్టించుకోవడం లేదని అన్నారు. అనంతరం ఆత్మహత్య చేసుకున్న స్వేచ్ఛ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం వహించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఉబ్బిని.సుందర్, గౌరవ సలహాదారుడు మేకల.నాగరాజు, ఉపాధ్యక్షుడు పోలేపొంగు.నాగరాజు, కూరపాటి.విజయ్, సహాయక కార్యదర్శి వై.నాగరాజు, ప్రచార కార్యదర్శి గుజ్జ.రామకృష్ణ, కమిటీ సభ్యులు పదంముత్తుం. కనకరాజు పాల్గొన్నారు.






## పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, బల్లలు వితరణ

**నేలకొండపల్లి, జూన్ 28 ప్రభాతవార్త :**



మండ్రాజుపల్లి గ్రామానికి చెందిన సీడీసీ మాజీ చైర్మన్ నెల్లూరి లీలా ప్రసాద్ దంపతులు తమ మనమరాలి జన్మదిన వేడుకను పురస్కరించుకుని శనివారం గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు, అంగన్వాడీ పిల్లలకు రూ.15 వేలు విలువ గల బ్యాగులు, కుర్చీలు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం దాత నెల్లూరి లీలాప్రసాదు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు లీలా ప్రసాద్ దంపతులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురవయ్య, ఉపాధ్యాయులు నాగులమీరా, అంగన్వాడి ఉపాధ్యాయులు సుజాత, నవ్య తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

**నేలకొండపల్లి, జూన్ 28 ప్రభాతవార్త:**

కాకతీయ విశ్వవిద్యాలయము మే నెలలో నిర్వహించిన డిగ్రీ ఆరవ సెమిస్టర్ వార్షిక పరీక్షల ఫలితాలలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని ఆ కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయం విడుదల చేసిన ఫలితాలలో కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు మెరుగైన స్కోరు సాధించారన్నారు. డిగ్రీలో మూడు సంవత్సరాలు కలిపి సిజిపిఏ ( క్యుములేటివ్ గ్రేడ్ పాయింట్ యావరేజ్ )లో బీఎస్సీ (బి.జెడ్సీ) లో భూక్య వెన్నెల 8.10, బి ఎ లో తేజావత్ నవ్య 7.64, బీఎస్సీ (ఎంపీసీఎస్) లో కల్లూరి ఈశ్వర చారి 7.54, బీకాంలో మద్రి అఖిల 7.10 పాయింట్లు సాధించారు. అదేవిధంగా తృతీయ సంవత్సరం ఆరవ సెమిస్టర్ బీఎస్సీ (బిజెడ్సీ)లో కె.సాయి హితేష్ 8.48, బీఎస్సీ (ఎంపీసీఎస్)లో కల్లూరి ఈశ్వరా చారి 8.29, బిఏ లో తేజావత్ నవ్య 8.00, బీకాంలో గుగులోత్ నితీశ 7.57 పాయింట్లు సాధించారన్నారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఆలేటి పరంజ్యోతి , అధ్యాపకులు అభినందించారు.

## సేవాలాల్ సేన స్టేట్ కమిటీ సెక్రటరీగా లాలు ప్రసాద్

**కూసుమంచి, జూన్ 28 (ప్రభాతవార్త) :**

హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన భవనంలో గురువారం శ్రీ సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభ జరిగింది. ఈ మేరకు సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ సెక్రటరీగా కూసుమంచి మండలం, ధర్మతండా నివాసి జర్పుల లాలు ప్రసాద్ ను నియమించారు. ఈ మేరకు కమిటీ అధ్యక్షుడు బానోతు హుస్సేన్ నాయక్ నియామక పత్రాన్ని శనివారం లాలు కు అందజేశారు. వారి ఎన్నిక పట్ల ధర్మ తండా ప్రజలు, పాలేరు నియోజకవర్గ బంజారా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఒక చిన్న గిరిజన తండాలో పుట్టి పెరిగి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ, ఎంఈడి, ఎంసీజే విద్యార్హతలు పొంది బంజారా జాతి హక్కుల సాధనలో తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా గతంలో అనేక పోరాటాలు చేసి ఈరోజు రాష్ట్ర కమిటీ సెక్రటరీగా ఎన్నిక కావడం ధర్మతండా గ్రామానికి గర్వకారణంగా గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మహాసభలో లాలూ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన జాతికి ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని లంబాడి ఎమ్మెల్యేలకు రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి పదవి ఇవ్వాలని, మైదాన ప్రాంతంలో కూడా ఐటీడీఏ శాఖలను ఏర్పాటు చేయాలని, లంబాడాలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, జీవో నెంబర్ 3ను పునరుద్ధరించాలని, శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రెండు కోట్ల రూపాయల నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ నాయక్, రాష్ట్ర ఇన్ చార్జ్ సైదా నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోతు హుస్సేన్ నాయక్, ఇతర గిరిజన నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కూసుమంచి మండల సేవాలాల్ సేన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ఎస్ఈ గారూ.. కలెక్టర్ ఆదేశాలు పాటించారా ?

**రూ.కోట్ల ఇసుకతవ్వకాల షరతులు గమనించారా**

**ప్రొసీడింగ్‌లోని మొదటి నిబంధన గుర్తుందా**

**పాలనా అనుమతులు తీసుకోవాలని సూచించారు**

**మరి మీరాపని చేశారా**

**చేస్తే దాని ఆధారాలు మీద్ద ఉన్నాయా**

**ఎన్‌జిటి స్టే కి మీరే బాధ్యులనే విషయం మరిచారా**





చర్ల/ప్రభాతవార్త

నదీమతల్లి గర్భం నుంచి రూ.కోట్ల విలువచేసే ఇసుక తవ్వకాలకు భద్రాద్రి కలెక్టర్ జారీచేసిన ప్రొసీడింగ్‌లో., నీటిపారుదల శాఖ సాంకేతికంగా ఇరుక్కుపోయింది. శ్యాండ్ ఉదంతం రోజురోజుకూ జఠిలమైపోతుండగా ఈ శాఖకు.. చాలా సమస్యలు ఎదురుకానున్నాయి. పర్యావరణానికి తీరని విఘాతం కలిగినందున, ప్రక్షాళణ నిమిత్తం రూ.53.41 కోట్ల పరిహారం చెల్లించాలని (పెనాలిటీ) ఎన్‌జిటి వారు కేంద్రపర్యావరణ మంత్రిత్వ శాఖ ద్వారా ఆదేశించిన విషయం ఇప్పటికి చాలాసార్లు చెప్పడం జరిగింది. ఈ నేపథ్యంలో అసలీ సీతమ్మసాగర్ ముంపు ప్రాంతంలో ఎలాంటి పనులూ చేయరాదని ట్రిబ్యునల్ నిషేధాన్ని విధించిన ఉపస్థితిలో ఇసుక తవ్వకాలు వ్యవహారపు ఉత్తర్వుల్లో ఇరిగేషన్ వారు వేలెట్టి లేని సమస్యలు కొనితెచ్చుకున్నారా అనిపిస్తుంది. జిల్లాకలెక్టర్ వారి ఆర్డర్‌లోని 2,3,4,5,6,7,8,9,10 రిఫరెన్సుల్లో ఎక్కడా ఎన్‌జిటి "స్టే" ప్రస్తావన తేనట్లే కనిపిస్తుంది. ఎందుకంటే ఆ ఆర్డర్‌లో ఎక్కడా ప్రస్ఫుటం కాలేదు. పైగా మొదటి రిఫరెన్స్ సిఆర్ నెంబర్: సి ఇ(1)/కెఎటిడిఎం/డిసిఇ/డిఇఇ1/శ్యాండ్ వాల్యువ్ం.1/24..25/586/1ఎస్ఓ/ఎం/ తేది:06.11.2024 ద్వారా ఇరిగేషన్ ఛీఫ్ఇంజనీర్ కొత్తగూడెం సర్కిల్ వారిదే. తత్తిమావన్నీ ఇదే శాఖలోని ఇతర ఇంజనీర్లవి. దీన్నిబట్టి పరిశీలిస్తే ఇసుక తవ్వకాలకు విడుదలైన కలెక్టర్ ఉత్తర్వుల్లో నీటిపారుదల వారిదే పెద్దపీటని అవగతమవుతుంది. ఈ ప్రస్తావనని ప్రత్యేకంగా ఎందుకు తేవాల్సివస్తున్నదంటే ఇందుకో బలమైన కారణముంది. అదేంటో ఇప్పుడు విశ్లేషిద్దాం.

### కలెక్టర్ విధించిన మొదటి నిబంధన

భద్రాద్రిజిల్లా కలెక్టర్ 16.04.2025 నాటి తన ఇసుక తవ్వకాల ప్రొసీడింగ్‌లో చివరన మొత్తం 28 కండిషన్లు పెట్టారు. అందులో మొదటిదాన్ని నిశితంగా గమనిస్తే.,కలెక్టర్ "ఎస్ఈ ఇరిగేషన్" కి ఓ సూచన చేశారు. ఈ ఇసుక తవ్వకాల అంశానికి సంబంధించి.,కాంపిటేటివ్ అథారిటీ నుంచి పాలనాపర అనుమతులు తప్పకుండా తీసుకోవాలని (షాల్ అబ్‌టైన్) నొక్కిమరీ ఆదేశించారు. అంటే ఈ తంతు పూర్తయితేనే గానీ ఇసుక తవ్వకాలను అధికారికంగా ప్రారంభించే వెసులుబాటు లేదని కలెక్టర్ దీనిద్వారా చెప్పకనే చెప్పారు. ఇరిగేషన్ ఎస్ఈ కి కాంపిటెంట్ అథారిటీ అంటే ఎవరో చర్చిద్దాం. మనకు అందుబాటులో ఉన్న సమాచారం మేరకు.,సంబంధిత ఛీఫ్ ఇంజనీరే ఎస్ఈ కి కాంపిటేటివ్ అథారిటీ అవుతారు. జీఓ ఎంఎస్ నెంబర్: 12/20/2/2016.. ఫర్‌స్ట్రీమ్‌లైనింగ్ ఆఫ్ ఎడ్మినిస్ట్రేషన్ అని ఉత్తర్వులు గతంలో జారీ అయ్యాయి. ఇందులో ఇరిగేషన్ ఎస్ఈ మీద ఛీఫ్ఇంజనీరే కాంపిటేటివ్ అథారిగా పేర్కొంటూ.,అన్నిరకాల పాలనానుమతుల్నీ ఈయన్నుంచే పొందాలని చెప్పారు. కాబట్టి.,కాంపిటేటివ్ అథారిటీ అని మాత్రమే అని కలెక్టర్ వదిలేసి ఆ అధికారి ఎవరో విడమరచి చెప్పలేదు కాబట్టి ప్రస్తుతానికి "సిఇ' నే "ఎస్ఇ" కి కాంపిటేటివ్ అథారిటీ అనుకోవాల్సిందే. మరి అలాంటప్పుడు.,కలెక్టర్ మొదటి షరతులో చెప్పిన విధంగా ఎస్ఇ దాన్ని అమలు చేశారా లేదా తెలియడంలేదు. తనపైని అధికారి సిఇ నుంచి పాలనానుమతులు తీసుకున్నారా లేదా అనేదాంట్లోనూ స్పష్టత లేదు. పైగా ఈ మొదటి రిఫరెన్స్‌లో సిఇ నే పాల్గొన్నారు కాబట్టి విషయాలన్నీ అయనకు నేరుగా తెలిసి ఉన్నట్లే కూడా.

### కలెక్టర్ చేయమన్నది ఇది

సరే.,"ఎస్ఇ" కి కాంపిటేటివ్ అథారిటీ "ఎస్ఇ" అనే అనుకుందాం. మరి ఇంతకీ ఈ ఎస్ఇ ని ఏవిధమైన పాలనాపర అనుమతులు తీసుకోమన్నారో అదీ చూద్దాం. రూల్(8) జిఓఎంఎస్ నెంబర్:3 తేది:08.01.2025 ద్వారా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అబ్‌టైన్ అంటే విధిగా పొందాలని కలెక్టర్ కరాకండిగా చెప్పారు. ఈ రూల్ చెబుతున్నదేమంటే..,ఏదేని నదీగర్భంలో ఇసుక తవ్వకాల సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని పట్టాభూములను పరిగణలోకి తీసుకోవాలి. ప్రైవేటు రైతు పొలాల్లో మైనింగ్ చేయాల్సిన ప్రత్యేక పరిస్థితుల్లో వారి పట్టాదారు పాస్‌బుక్ ఆధారంగా యాజమాన్య హక్కులు నిర్ధారించి, ఆవెంటనే వారిని ఇసుక తవ్వకాల ఎగ్రిమెంట్‌లోకి తీసుకోవాలి. ఇందుకు జిల్లా లెవెల్ శ్యాండ్ కమిటీ ఛైర్మెన్ నేరుగా బాధ్యత వహించాలి. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత మాత్రమే ఇసుక సేకరణకు ఉపక్రమించాలి. ఈ పనే చేయమని కలెక్టర్ 1 వ కండిషన్లో సూచించారు. మరి ఇది జరిగిందా. జరిగితే ఎన్ని ఎకరాల ప్రైవేటు భూముల్లో మైనింగ్ జరపాల్సివచ్చిందో గుర్తించారా, గుర్తిస్తే ఆ పట్టాదారు పేర్లను అగ్రిమెంట్‌లోకి తీసుకున్నారా, ఇదంతా జరగడానికి ఇరిగేషన్ ఎస్ఈ కి ఎంత సమయం పట్టింది, ఈ వివరాలేమైనా వీళ్ళవద్ద ఉన్నాయా, అనే ప్రశ్నలకు సంబంధిత శాఖ అనివార్యంగా సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఇదంతా జరిగితే ఫర్వాలేదు. కానీ ఈ పాయింట్‌ని ఎస్ఈ వదిలేసి అసలు పట్టించుకోకుండా నిమ్మకుండి పోయి.,తవ్వకాలు మాత్రం మొదలైపోతే మాత్రం ఇది చాలా పెద్ద నిర్లక్ష్యమవుతుంది. తెల్లం నరేష్ ఈవిషయాలన్నింటినీ ఎన్‌జిటి ట్రిబ్యునల్‌కి విన్నవిస్తున్నారు. మళ్ళీ అక్కడ తీరని వివాదమై.,ఇప్పుడు మేం సంధించిన ప్రశ్నలే న్యాయస్థానంలోనూ ఎదురైతే వీళ్ళకే ఇబ్బంది.

# రాష్ట్రానికి ఆదర్శంగా ఖమ్మం వ్యవసాయ రంగం

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఎరువుల, విత్తనాల కొరత రాకుండా పటిష్ట చర్యలు**

**ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల సాగును ప్రోత్సహించాలి**

**ప్రతి ఏ.ఈ.ఓ. పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు**

**ఎరువుల వాడకం తగ్గేలా రైతులకు అవగాహన కల్పించాలి**

**వ్యవసాయ, హార్టికల్చర్ శాఖల పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, బ్యూరో జూన్ 28: ప్రభాతవార్త

రాష్ట్రానికి ఆదర్శంగా ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగం అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం వ్యవసాయ, ఉద్యానవన శాఖల పని తీరుపై అధికారులతో సమీక్షి ంచారు.వ్యవసాయ సాగు, ఎరువులు, విత్తనాల లభ్యత, రైతు భరోసా, రైతు భీమా, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ మండలాల వారీగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..ఖమ్మం జిల్లాలో ఆధునిక సాగు పద్ధతులు పాటించడం, పంటల మార్పిడి విధానం అమలు వంటి కార్యక్రమాల్లో మన జిల్లా, రాష్ట్రంలో ఆదర్శవంతంగా తయారు చేయాలని సూచించారు.ఎరువులు, విత్తనాల లభ్యత పట్ల ఎటువంటి ఫిర్యాదులు రాకుండా మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విత్తనాల నాణ్యత చాలా కీలకంగా పరిగణించాలని, ఎక్కడ కల్తీ విత్తనాలు విక్రయం జరగకూడదనీ, ఎరువులు, విత్తనాల లభ్యత లేక రైతులు లైన్ లో ఉన్నారు అనే మాట ఖమ్మం జిల్లాలో రావడానికి వీలు లేదని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులకు తన పరిధిలోని రైతుల గురించి సంపూర్ణ సమాచారం ఉండాలని అన్నారు.9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసి, వ్యవసాయ రంగ ప్రాధాన్యతను తెలియజేసిందని, ప్రతి మండల వ్యవసాయ అధికారి తన పరిధిలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.జిల్లాలో ఎరువులు, విత్తనాల స్టాక్ లభ్యత వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ కావాలని అన్నారు. మన దేశం ప్రతి సంవత్సరం వేల కోట్ల విలువ చేసే ఆయిల్ పామ్ దిగుబడి చేసుకుంటున్నదని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ పంట ఎక్కువ మొత్తంలో విస్తరించాలని అన్నారు.జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యం చేరుకోవాలని, ప్రతి క్లస్టర్ కు ఒకే రకమైన లక్ష్యాలు కాకుండా స్థానిక పరిస్థితుల కనుగుణంగా ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను నిర్దేశించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తనకు కేటాయించిన ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలని, రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. వరి పంట వైపు మాత్రమే రైతు మొగ్గు చూపకుండా లాభసాటి పంటల సాగు జరిగేలా చూడాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతుల నుండి, రైతు వాటా డీడీలు తీసుకోవాలని, ప్రభుత్వం నుంచి అవసరమైన మంజూరు పత్రాల జారీ వెంటనే జరిగేలా చూడాలని అన్నారు. ఆధునిక సాంకేతికత ద్వారా వ్యవసాయం సాగు చేయడం వల్ల రైతులకు కలిగే లాభాలను వివరించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు వారి పరిధిలో ఎరువుల వినియోగం తగ్గించడం, నేచరల్ ఫార్మింగ్ పెంచడం, సాగు దిగుబడి పెంచడం వంటి అంశాలపై దృష్టి సారించి రైతులకు తరచూ అవగాహన కల్పించాలని అన్నారు. పొలం మధ్యలో ఫిష్ పాండ్ అభివృద్ధి చేయడం వల్ల వచ్చే లాభాల గురించి రైతులకు వివరించాలని అన్నారు. ప్రతి ఇంచ్ భూమి పూర్తి స్థాయిలో వాడుతూ రైతుల ఆదాయం పెంచెందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేచరల్ ఫార్మింగ్ జరిగే పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తానని అన్నారు. జిల్లాలో ఇతర రైతులకు కూడా నేచరల్ ఫార్మింగ్ పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. నేచరల్ ఫార్మింగ్ చేసే రైతులతో సాధారణ రైతులకు అవగాహన కల్పన కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఇంచార్జ్ జిల్లా ఉద్యానవన అధికారి ముత్యాలు, కూసుమంచి, వైరా, ఖమ్మం అర్బన్, సత్తుపల్లి, మధిర ఏడిఏలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్ అధికారిణి అనిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.